



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 107 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 23 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :107 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 23 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## నేడు సీఎం చంద్రబాబు

# ‘క్వాంటం టాక్’...

### 50 వేల మంది టెక్ విద్యార్థులను ఉద్దేశించి కీలక ప్రసంగం

- నేడు టెక్ విద్యార్థులతో మాట్లాడనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- క్వాంటం ప్రోగ్రామ్‌కు 50 వేల మందికి పైగా రిజిస్ట్రేషన్లు
- నమోదు చేసుకున్నవారిలో 51 శాతం మంది అమ్మాయిలే!
- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఐబీఎం, టీసీఎస్‌లో ఇంటర్న్‌షిప్
- అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం



**పెన్ పవర్ డెస్క్:**క్వాంటం టెక్నాలజీ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ‘క్వాంటం టాక్‘ పేరిట ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు (డిసెంబరు 23) ఉదయం 9:30 గంటలకు టెక్ విద్యార్థులను ఉద్దేశించి డిజిటల్ మాధ్యమం ద్వారా ప్రసంగించనున్నారు. క్వాంటం ఐటీ కంపెనీలైన క్యూబిట్, వైసర్‌లతో కలిసి ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ఈ క్వాంటం ప్రోగ్రామ్ కోసం కేవలం 10 రోజుల వ్యవధిలోనే రాష్ట్రవ్యాప్తంగా 50 వేల మందికి పైగా టెక్ విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వీరిలో 51 శాతం మంది మహిళా విద్యార్థులే ఉండటం విశేషం. అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దడంతో పాటు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన మానవ వనరులను సిద్ధం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. తన ప్రసంగంలో సీఎం చంద్రబాబు ఏపీలో క్వాంటం టెక్నాలజీ అభివృద్ధికి సంబంధించిన దీర్ఘకాలిక రోడ్‌మ్యాప్‌ను వివరించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 3 వేల మందికి ఉన్నత స్థాయి శిక్షణ ఇవ్వనున్నారు. వీరి నుంచి ఎంపిక చేసిన 100 మంది విద్యార్థులకు ఐబీఎం, టీసీఎస్ వంటి ప్రముఖ కంపెనీలతో పాటు కేంద్ర ప్రభుత్వ సంస్థలైన సీఎస్ఐఆర్, సీడాక్, నేషనల్ క్వాంటం మిషన్‌లలో ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పిస్తారు. నేషనల్ క్వాంటం మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా, రాబోయే మూడేళ్లలో ఏపీ నుంచి లక్ష మంది క్వాంటం నిపుణులను తయారు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం కార్యదర్శి అభయ్ కరాండికర్, ఐఐటీ చెన్నై డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి, వైసర్ డైరెక్టర్ ప్రాచీ వఖారియా వంటి ప్రముఖులు పాల్గొననున్నారు.

---

### సోనియా, రాహుల్ గాంధీలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

- నేషనల్ హెరాల్డ్ కేసులో హైకోర్టు నోటీసులు
- ఈడీ ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి ట్రయల్ కోర్టు నిరాకరణ
- ట్రయల్ కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసిన ఈడీ

వివరాలు 2లో..



### కర్ణాటకలో సీఎం మార్పును డిసైడ్ చేసేది ఆయనే



- కర్ణాటక నాయకత్వ మార్పుపై రాహుల్ గాంధీదే తుది నిర్ణయమని చెప్పిన సిద్ధరామయ్య
- అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటానని స్పష్టీకరణ
- సీఎం మార్పుపై పదేపదే ప్రశ్నిస్తున్న మీడియాపై అసహనం వ్యక్తం చేసిన సీఎం
- డీకే శివకుమార్‌తో రాజన్న భేటీని సమర్థించిన ముఖ్యమంత్రి

వివరాలు 2లో..

### ట్రావెల్ వ్లాగర్ స్వాతి రోజాను అభినందించిన పవన్ కల్యాణ్...

- డిప్యూటీ సీఎం పవన్‌ను కలిసిన జెన్ జెడ్ వ్లాగర్ స్వాతి రోజా
- ఆధ్యాత్మిక యాత్ర చేస్తున్న స్వాతికి పవన్ అభినందనలు
- శ్రీశైలంలో ఇబ్బందుల నేపథ్యంలో ప్రత్యేక దర్శనాల ఏర్పాటు
- పవన్ చూపిన చొరవకు కృతజ్ఞతలు తెలిపిన యువ యాత్రికురాలు



**పెన్ పవర్ డెస్క్:**దేశవ్యాప్తంగా ఒంటరిగా బైక్‌పై ఆధ్యాత్మిక యాత్ర చేస్తున్న జెన్ జెడ్ ట్రావెల్ వ్లాగర్ స్వాతి రోజాను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు. సోమవారం మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆమె పవన్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమ య్యారు. స్వాతి చేస్తున్న

వివరాలు 2లో..

### నంది అవార్డులపై కీలక ప్రకటన చేసిన మంత్రి కందుల దుర్గేశ్



- ఉగాది నాటికి నంది అవార్డులు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్న కందుల దుర్గేశ్
- సినీ ప్రముఖులతో త్వరలోనే సమావేశం నిర్వహిస్తామని వెల్లడి
- ఏపీలో షూటింగులు చేసుకునే సినిమాలకు ప్రోత్సాహకాలు ఇస్తామన్న మంత్రి

వివరాలు 2లో..

### ఉద్యోగాలు మా బాధ్యత కాదు... చేతులెత్తేసిన పాక్ ప్రభుత్వం!

- ఉద్యోగాల కల్పన ప్రభుత్వ బాధ్యత కాదు
- ఆ బాధ్యత ప్రైవేటు రంగందేనన్న పాక్ ఆర్థిక మంత్రి
- దేశంలో 80 లక్షల మందికి పైగా నిరుద్యోగులు
- ప్రభుత్వ వైఫల్యాలతో కుప్పకూలుతున్న పరిశ్రమలు
- పెట్టుబడులు లేక పారిశ్రామిక రంగం తీవ్ర సంక్షోభం

**పెన్ పవర్ డెస్క్:**పాకిస్థాన్‌లో తీవ్ర ఆర్థిక సంక్షోభం, పెరుగుతున్న నిరుద్యో గంపై ఆ దేశ ప్రభుత్వం కీలక వ్యాఖ్యలు చేసింది. ఉద్యో గాల కల్పన ప్రభుత్వ

వివరాలు 2లో..



### మాస్కోలో కారు బాంబు దాడి.. రష్యాకు చెందిన కీలక జనరల్ మృతి

- బాంబు దాడిలో మృతి చెందిన ఆపరేషనల్ అడిషనల్ ట్రైనింగ్ డైరెక్టర్ అధిపతి
- ఆయన కారు కింద అమర్చిన పరికరం పేలడంతో మృతి
- ఈ దాడి వెనుక ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ హస్తం ఉన్నట్లు అనుమానాలు

**పెన్ పవర్ డెస్క్:**మాస్కోలో జరిగిన కారు బాంబు దాడిలో కీలక రష్యా సైనిక జనరల్ ఒకరు మృతి

వివరాలు 2లో..



### అమరావతిలో కల్చరల్ సెంటర్... సీఆర్డీఏ సమావేశంలో కీలక నిర్ణయం

- అమరావతిలో కల్చరల్ సెంటర్ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు ఆదేశం
- జోన్-8 ఎల్పీఎస్ లేఅవుట్ అభివృద్ధికి రూ.1358 కోట్ల కేటాయింపు
- క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణం గడువులోగా పూర్తి చేయాలని సూచన
- వివిధ అభివృద్ధి పనులకు 56వ సీఆర్డీఏ సమావేశంలో ఆమోదం
- రాజధాని రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశం



**పెన్ పవర్ డెస్క్:**రాజధాని అమరావతిలో రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఒక ఆధునిక కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. దీని కోసం వెంటనే అనువైన భూమిని గుర్తించాలని సూచించారు. నేడు సచివాలయంలో జరిగిన 56వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఆయన అధ్యక్షత వహించి, పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా రాజధాని అభివృద్ధి పనులపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, “ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణకు అమరావతిలో ఒక వేదిక ఉండాలి. రాష్ట్ర సంస్కృతికి అద్దంపట్టేలా కల్చరల్ సెంటర్ నిర్మాణం చేపట్టాలి. నిర్దేశిత గడువులోగా క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణం పూర్తి చేయాలి. భూములిచ్చిన రైతులకు కేటాయించిన ప్లాట్ల వద్ద పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలి. వారి సమస్యలను ఏమాత్రం జాప్యం చేయకుండా పరిష్కరించాలి,“ అని స్పష్టం చేశారు. రాజధాని ప్రాంతంలోని అటవీ ప్రాంతాలను అభివృద్ధి

వివరాలు 2లో..

### ఏపీలో అధికార పార్టీలకు కార్పొరేట్ అండ

**టీడీపీకి రూ.83 కోట్లు, జనసేనకు రూ.25 కోట్లు**

- టీడీపీ, జనసేన పార్టీలకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారీగా విరాళాలు
- ఫార్మా, సోలార్, రియల్ ఎస్టేట్ రంగాల నుంచి పెద్ద మొత్తంలో విరాళాలు
- టీడీపీకి ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ నుంచి రూ.40 కోట్ల భారీ విరాళం
- రాజకీయ పార్టీలకు ప్రధాన మార్గంగా మారిన ఎలక్టోరల్ ట్రస్టులు
- జనసేనకు వ్యక్తుల నుంచి అధికంగా నిధులు, ఎలక్టోరల్ ట్రస్టుల నుంచి శూన్యం

వివరాలు 2లో..





### ఛత్తీస్ గఢ్ సరిహద్దులో మావోయిస్టుల భారీ డంప్ ధ్వంసం

- మీనాగట్ట అడవుల్లో ఆయుధ తయారీ కేంద్రం
- ధ్వంసం చేసిన భద్రతా దళాలు
- భారీ ఎత్తున పేలుడు పదార్థాలు స్వాధీనం

**పెన్ పవర్ డెస్క్:**ఒడిశా-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టులు దాచిపెట్టిన భారీ ఆయుధ సామగ్రిని భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. మావోయిస్టుల కదలికలపై అందిన పక్కా సమాచారంతో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టిన జవాన్లు, మీనాగట్ట అడవుల్లో భూమిలో పాతిపెట్టిన పేలుడు పదార్థాలను మరియు ఆయుధాలను వెలికితీశారు.సరిహద్దు జిల్లాల్లోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు

వివరాలు 2లో..

### మేక తలలు నరికి, రక్తాభిషేకాలు చేయిస్తున్నారు

- చిన్నపిల్లలతో రప్పా రప్పా అంటూ ఫ్లెక్సీలు పెట్టిస్తున్నారన్న అనిత
- నేర ప్రవృత్తిని పెంపొందిస్తున్నారని మండిపాటు
- వచ్చే ఎన్నికల్లో కూడా వైసీపీకి ప్రజలు బుద్ధి చెబుతారని వ్యాఖ్య



**పెన్ పవర్ డెస్క్:**వైసీపీపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత మరో సారి విమర్శలు గుప్పించారు. వైసీపీ బాధ్యతా రహిత తమైన ప్రతిపక్షంగా తయారైందని మండిపడ్డారు. చిన్నపిల్లలతో

వివరాలు 2లో..

# ఎడిటర్ వ్యూ

## గళం విప్పేదెన్నడు...? గ్రౌండ్ లెవెల్లో బలోపేతం అయ్యేదెప్పుడు?

జనసేన అధినేత పవన్ కల్యాణ్ చరిష్మాకు తిరుగులేదు. ఆయనకు లక్షలాది మంది అభిమానులున్నారు. అదే ఆయన బలం.. బలగం. ఇక సామాజికవర్గం పరంగా కూడా ఆంధ్రప్రదేశ్ లో శాసించే స్థాయిలో ఉండటం పవన్ కల్యాణ్ కు కలసి వచ్చే అంశం. అయినా పవన్ కల్యాణ్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా, పార్టీని రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరించే దిశగా ప్రయత్నాలు మాత్రం చేయడం లేదన్నది వాస్తవం. రెండేళ్ల నుంచి పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతున్నారు. ఇన్నాళ్లూ తాను అధికారానికి కొత్త కావడంతో తనకు అప్పగించిన శాఖలపై అధ్యయనం చేయడానికేనని పవన్ కల్యాణ్ చెబుతున్నప్పటకీ ఆయన మాటలను క్యాడర్ నమ్మింది.బలీయమైన శక్తిగా....కానీ పవన్ కల్యాణ్ కు రాష్ట్రంలో బలీయమైన శక్తిగా, క్షేత్రస్థాయిలో పట్టున్న పార్టీగా జనసేనను తీర్చి దిద్దే ఉద్దేశ్యం మాత్రం కనిపించడం లేదు. ఎక్కడ తగ్గాలో.. ఎక్కడ నెగ్గాలో తెలిసిన వ్యక్తి అని పవన్ ప్రశంసిచేవారున్నా ఆ డైలాగు సినిమాలకే సరిపోతుంది. బలముంటేనే కూటమిలో పై చేయి సాధించడానికి వీలవుతుంది. లేకుంటే జనసేన చేతులు కింద ఉండాల్సిందేనన్న వాస్తవ విషయాన్ని మాత్రం పవన్ కల్యాణ్ మర్చిపోతున్నారని పార్టీ నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటి వరకూ చాలా నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జులు లేకపోవడం, బూత్ లెవెల్ కమిటీలు నియమించకపోవడంతో పాటు జిల్లాల వారీగా నేతలతో సమావేశం కాకపోవడం కూడా పవన్ రాజకీయాలను లైట్ గా తీసుకుంటున్నట్లు తెలిసింది.ప్రస్తుత హోదాతోనే...ప్రస్తుతం ఆంధ్రా రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్. కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా ఆయన బిజీగా ఉన్నారు. పవన్ కళ్యాణ్ తన ప్రస్తుత హోదాతోనే వంద శాతం సంతృప్తిగా ఉన్నట్టు కనిపిస్తున్నట్లే ఉది. పవన్ కల్యాణ్ తీరు చూస్తుంటే తనకు ఈ బాధ్యత చాలు అన్నట్లు ఉంది. ఇది ఆయన సింప్లిసిటీకి నిదర్శనం కావొచ్చు, కానీ 'సీఎం .. సీఎం' అని నినదించే పవన్ కల్యాణ్ అభిమానుల ఆశలపై నీళ్లు చల్లినట్లేనని కామెంట్స్ వినపడుతున్నాయి.బూత్ స్థాయి కమిటీలు, నియోజకవర్గ ఇన్చార్జిల వ్యవస్థ లేకపోతే ఎన్నికల్లో కోరినన్ని సీట్లు కూడా దక్కవన్న ఆందోళన జనసైనికుల్లో ఉంది. పార్టీ ఏర్పాటయి పదేళ్లు కావస్తున్నా పటిష్టమైన క్యాడర్ అంటూ లేకపోవడం ఖచ్చితంగా బలహీనమే.ఓట్లగా మారాలంటే...మరొకవైపు పవన్ కల్యాణ్ కు సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. అవి ఓట్లగా మారతాయనుకుంటే పొరపాటే. గళం విప్పాలి. కాపు సామాజికవర్గం తానున్నానంటూ పవన్ గట్టి సంకేతాలను కూడా పంపగలగాలి. అప్పుడే సాలిడ్ ఓటు బ్యాంకు జనసేన సొంత మవుతుంది. మొన్నటి ఎన్నికల్లో హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేటుతో విజయం సాధించడానికి యాభై శాతం పవన్ కల్యాణ్ క్రేజ్ అయితే. మరొక యాభై శాతం కూటమి పొత్తు వల్లనేనన్నది వాస్తవం. ఒంటరిగా ప్రభుత్వాన్ని స్థాపించే స్థాయికి ఇంకా పార్టీ ఎదగాల్సి ఉంటుంది. పవన్ కల్యాణ్ కింగ్ మేకర్ గానే ఉండదలచుకున్నట్లుంది. కింగ్ అవ్వాలన్న ఉద్దేశ్యం ఆయనలో కనిపించడం లేదన్న అభిప్రాయం జనసేన నేతల్లోనే వ్యక్తమవుతుంది. మరి పవన్ ఫ్యాన్స్ కోరిక తీర్చేలా మారతారా? లేదా? అన్నది చూడాలి.

# ఛత్తీస్ గఢ్ సరిహద్దులో మావోయిస్టుల భారీ డంప్ ధ్వంసం

భారీ విధ్వంసానికి ప్లాన్ చేస్తున్నట్లు ఇంటిలిజెన్స్ వర్గాల నుంచి సమాచారం అందింది. దీనితో రంగంలోకి దిగిన ప్రత్యేక బలగాలు, స్థానిక పోలీసు దళాలు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ తనిఖీల్లో మావోయిస్టుల ఆయుధ తయారీ కేంద్రాన్ని, ప్రదేశంలో మావోయిస్టులు నిల్వ చేసిన భారీ ఆయుధ గిడ్డంగిని గుర్తించారు. ఆయుధ తయారీ కేంద్రాన్ని ధ్వంసం చేసి, అక్కడున్న ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం, స్వాధీనం చేసుకున్న వాటిలో భారీ ఎత్తున ఐఈడీ పేలుడు పదార్థాలు, వైర్లు, డిటోనేటర్లు, మందుగుండు సామగ్రి మరియు కొన్ని దేశవాళీ తుపాకులు ఉన్నాయి. వీటితో పాటు మావోయిస్టులకు సంబంధించిన యూనిఫామ్‌లు, కిట్ బ్యాగులు మరియు విప్లవ సాహిత్యాన్ని కూడా భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు లభించడంతో ఆ ప్రాంతంలో అదనపు బలగాలను రంగంలోకి దించారు. మావోయిస్టులు భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకుని ఈ పేలుడు పదార్థాలను అమర్చాలని భావించి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతమంతా జల్లెడ పడుతున్నామని, అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

# కర్ణాటకలో సీఎం మార్పును డిసైడ్ చేసేది ఆయనే

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై కొనసాగుతున్న ఊహాగానాలకు తెరదించేలా సీఎం సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర సీఎం మార్పు రగడపై అగ్రనేత నేత రాహుల్ గాంధీ నిర్ణయం తీసుకుంటారని అన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం తీసుకునే నిర్ణయానికే తామంతా కట్టుబడి ఉంటామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం తన సొంతూరు మైసూరులో ఆయన మీడియాతో మాట్లాడారు.సీఎం మార్పుపై మీడియా పదేపదే చర్చించడంపై సిద్ధరామయ్య అసహనం వ్యక్తం చేశారు. "ఈ విషయంపై ఇన్ని ప్రశ్నలు ఎందుకు? నేను ఇప్పటికే శాసనసభలో దీని గురించి మాట్లాడాను. మళ్ళీ చర్చ అనవసరం" అని అన్నారు. తాను పూర్తికాలం సీఎంగా కొనసాగుతానని ఇటీవల అసెంబ్లీ వేదికగా ప్రకటించిన సిద్ధరామయ్య, తాజా వ్యాఖ్యలతో బంతిని అధిష్ఠానం కోర్టులోకి నెట్టారు.గతవారం మంత్రి కేఎన్ రాజన్న, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో భేటీ అయిన విషయంపై అడిగిన ప్రశ్నకు సిద్ధరామయ్య స్పందిస్తూ.. "డీకే శివకుమార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు. ఆయన్ను కలవడంలో తప్పేముంది?" అని ప్రశ్నించారు.మరోవైపు, సిద్ధరామయ్య, శివకుమార్ మధ్య ఆధిపత్య పోరుపై ప్రతిపక్ష బీజేపీ విమర్శలు గుప్పిస్తోంది. కాంగ్రెస్ అధిష్ఠానానికి ఈ సమస్యను పరిష్కరించే సత్తా లేదని ఎద్దేవా చేస్తోంది. ఈ వారంలో డీకే శివకుమార్ ఢిల్లీ పర్యటనకు వెళ్లనుండటం, శనివారం జరగనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి సిద్ధరామయ్యకు ఆహ్వానం అందే అవకాశం ఉండటంతో.. కర్ణాటక రాజకీయాలు మరింత వేడెక్కాయి.

# ఏపీలో అధికార పార్టీలకు కార్పొరేట్ అండ

ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ (టీడీపీ), జనసేన పార్టీలకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను భారీగా విరాళాలు అందాయి. ఫార్మా, పునరుత్పాదక ఇంధన (సోలార్), రియల్ ఎస్టేట్ రంగాలకు చెందిన ప్రముఖ కంపెనీలతో పాటు పలువురు వ్యక్తులు ఈ పార్టీలకు పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చారు. 2024 జూన్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, పార్టీలు తమ విరాళాల వివరాలను ఎన్నికల సంఘానికి సమర్పించాయి. ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో ఈ వివరాలకు ప్రాధాన్యత ఏర్పడింది.

**టీడీపీకి రూ.83.03 కోట్లు**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీకి 2024-25లో మొత్తం రూ.83.03 కోట్ల విరాళాలు అందాయి. గతేడాది వచ్చిన రూ.100.18 కోట్లతో పోలిస్తే ఇది రూ.17.15 కోట్లు తక్కువ. ఈ నిధులలో రూ.38 కోట్లను పేదల ఆరోగ్య పథకం వంటి కార్యక్రమాలకు కేటాయించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. "మాకు అందిన ప్రతీ రూపాయికి జవాబుదారీగా ఉంటాం" అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.టీడీపీకి విరాళాలు ఇచ్చిన వారిలో ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ రూ.40 కోట్లతో అగ్రస్థానంలో నిలిచింది. హైదరాబాద్‌కు చెందిన నాట్కో ఫార్మా రూ.7 కోట్లు, బెంగళూరుకు చెందిన వర్సిటీ ఎడ్యుకేషన్ మేనేజ్‌మెంట్ రూ.5 కోట్లు, ఏబీ జనరల్ ట్రస్ట్ రూ.5 కోట్లు, ట్రయంఫ్ ట్రస్ట్ రూ.4 కోట్లు అందించాయి. ప్రకాశం జిల్లాకు చెందిన ప్రియా ఆక్వా ఫార్మ్స్, బెంగళూరుకు చెందిన యునైటెడ్ టెలీ లింక్స్ చెరో రూ.2 కోట్లు ఇచ్చాయి. సోలార్ విద్యుత్ రంగానికి చెందిన పలు కంపెనీలు కూడా టీడీపీకి నిధులు అందించాయి. ఇక వ్యక్తుల పరంగా శరత్ బాబు బొల్లినేని, కృష్ణ మోహన్ బొల్లినేని తలా రూ.2 కోట్లు విరాళంగా ఇచ్చారు.

**జనసేనకు రూ.25.33 కోట్లు**

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీకి ఇదే ఆర్థిక సంవత్సరంలో రూ.25.33 కోట్ల విరాళాలు అందాయి. పార్టీకి ఎలక్టోరల్ ట్రస్టుల నుంచి ఎలాంటి నిధులు అందకపోవడం గమనార్హం. జనసేనకు వ్యక్తులు, కార్పొరేట్ సంస్థల నుంచి విరాళాలు అందాయి. హైదరాబాద్ షాద్‌నగర్‌కు చెందిన రవికుమార్ ఆకుల అత్యధికంగా రూ.5 కోట్లు విరాళం ఇచ్చారు.హైదరాబాద్‌కు చెందిన ఆర్వీఎం కన్‌స్ట్రక్షన్స్ రూ.3 కోట్లు, డీవీకే కన్‌స్ట్రక్షన్స్ రూ.2 కోట్లు, నాట్కో ఫార్మా రూ.1 కోటి, ఉద్దరాజు శ్రీరామ లక్ష్మీపతి భోగరాజు రూ.1 కోటి చొప్పున విరాళాలు అందించారు. "రూ.10, రూ.20 ఇచ్చే చిన్న దాతలు, పెన్షనర్లు, పార్టీ కార్యకర్తల మద్దతు మరువలేనిది" అని జనసేన అధికార ప్రతినిధి అజయ్ కుమార్ వేములపాటి కృతజ్ఞతలు తెలిపారు.

**బీజేపీకి రూ.6,088 కోట్లు**

కాగా, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో బీజేపీకి ఏకంగా రూ. 6,088 కోట్ల విరాళాలు అందాయి. అంతకుముందు ఏడాదితో (రూ. 3,967 కోట్లు) పోలిస్తే ఇది 53 శాతం అధికం. గత ఆరేళ్లలో బీజేపీకి ఇదే అత్యధిక విరాళాల సేకరణ కావడం గమనార్హం. బీజేపీకి అందిన విరాళాలు, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌కు వచ్చిన నిధుల (రూ. 522.13 కోట్లు) కంటే దాదాపు 12 రెట్లు ఎక్కువ. దజనుకు పైగా ప్రతిపక్ష పార్టీలకు అందిన మొత్తం విరాళాలతో పోల్చినా, బీజేపీకి వచ్చిన నిధులు 4.5 రెట్లు అధికంగా ఉన్నాయి.

ఎలక్టోరల్ బాండ్ల స్థానంలో ఇప్పుడు ఎలక్టోరల్ ట్రస్టులు కీలక నిధుల సమీకరణ మార్గంగా మారాయి. బీజేపీకి అందిన మొత్తం విరాళాల్లో 61 శాతం, అంటే రూ. 3,744 కోట్లు ఈ ట్రస్టుల ద్వారానే వచ్చాయి. ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్, ప్రోగ్రెసివ్ ఎలక్టోరల్ ట్రస్ట్ వంటివి ప్రధాన పాత్ర పోషించాయి. దేశంలోని అతిపెద్ద కార్పొరేట్ సంస్థలైన టాటా గ్రూప్, ఎల్&టీ, మేఘా ఇంజినీరింగ్, ఓపీ జిందాల్ గ్రూప్, మహీంద్రా వంటివి ఈ ట్రస్టులకు భారీగా విరాళాలు అందించాయి. అత్యధికంగా టాటా గ్రూప్ నిధులు సమకూర్చిన సంస్థగా నిలిచింది. సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, వేదాంత లిమిటెడ్ వంటి సంస్థలు కూడా బీజేపీకి భారీగా విరాళాలు ఇచ్చాయి.

# ఉద్యోగాలు మా బాధ్యత కాదు... చేతులెత్తేసిన పాక్ ప్రభుత్వం!

- మొదటి పేజి తరువాయి

బాధ్యత కాదని, ఆ పని పూర్తిగా ప్రైవేటు రంగమే చూసుకోవాలని పాక్ ఆర్థిక మంత్రి ముహమ్మద్ ఔరంగజేబు స్పష్టం చేశారు. తీవ్రమైన ఆర్థిక ఒడిదొడుకులు, ఉద్యోగాల కొరతతో సతమతమవుతున్న దేశంలో ఆయన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.ప్రస్తుతం పాకిస్థాన్‌లో నిరుద్యోగం రేటు 7.1 శాతానికి చేరింది. అధికారిక లెక్కల ప్రకారమే దేశంలోని 7.72 కోట్ల కార్మిక శక్తిలో 80 లక్షల మందికి పైగా ఉద్యోగాలు లేకుండా ఉన్నారు. పేదరికం, అల్పాదాయం పెరిగిపోవడంతో ప్రజల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయి. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో, ఉద్యోగ కల్పనకు అనువైన వాతావరణాన్ని సృష్టించాల్సిన ప్రభుత్వమే బాధ్యత నుంచి తప్పుకోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ప్రైవేటు రంగం ఎందుకు విఫలమవుతోంది?**

సిద్ధాంతపరంగా ఉద్యోగాల కల్పనలో ప్రైవేటు రంగం కీలకమే అయినప్పటికీ, పాకిస్థాన్‌లో అందుకు అనుకూల పరిస్థితులు లేవు. నిరంతర రాజకీయ అస్థిరత, ఆర్థిక విధానాల్లో స్పష్టత లేకపోవడం, అనూహ్యంగా మారే పన్నుల విధానం, అధిక వడ్డీ రేట్లు, ఇంధన కొరత, కరెన్సీ అస్థిరత వంటి కారణాలతో ప్రైవేటు కంపెనీలు విస్తరణకు ముందుకు రావడం లేదు. దీనికి తోడు, నిర్మాణ, రియల్ ఎస్టేట్ వంటి రంగాలలో చట్టవిరుద్ధ శక్తులు, మాఫియాల బెదిరింపులు పెరిగిపోయాయని, బిల్డర్ల నుంచి భారీగా డబ్బు వసూలు చేస్తున్నారని అసోసియేషన్ ఆఫ్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ ఆరోపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో పెట్టుబడిదారులు వెనక్కి తగ్గుతున్నారు.

**కుప్పకూలుతున్న పారిశ్రామిక రంగం**

గడిచిన ఆరేళ్లుగా పాకిస్థాన్ పారిశ్రామిక రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. లాహోర్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ నివేదిక ప్రకారం, తయారీ రంగంలో ప్రైవేటు పెట్టుబడులు 2019 ఆర్థిక సంవత్సరంలో రూ.706 బిలియన్ల నుంచి 2025 నాటికి రూ.377 బిలియన్లకు, అంటే ఏకంగా 46 శాతం పడిపోయాయి. కొత్త పెట్టుబడులు రాకపోగా, ఉన్న యంత్రాలను ఆధునికీకరించేందుకు కూడా నిధులు లేని దుస్థితి నెలకొంది. బంగ్లాదేశ్, వియత్నాం వంటి దేశాలతో పోలిస్తే పాకిస్థాన్‌లో విద్యుత్ ఛార్జీలు అధికంగా ఉండటం కూడా పోటీతత్వాన్ని దెబ్బతీస్తోంది.

ఉద్యోగాలను నేరుగా సృష్టించకపోయినా, వాటి కల్పనకు అవసరమైన స్థిరమైన విధానాలు, చౌక రుణాలు, నిరంతరాయ ఇంధన సరఫరా, శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ మౌలిక సమస్యలను పరిష్కరించకుండా బాధ్యతను ప్రైవేటు రంగంపైకి నెట్టడం వ్యూహం కాదు, అది బాధ్యతారాహిత్యమే అవుతుందని పాకిస్థాన్‌కు చెందిన ప్రముఖ ఆంగ్ల పత్రిక 'డాన్' తన కథనంలో విశ్లేషించింది.

# అమరావతిలో కల్చరల్ సెంటర్... సీఆర్డీఏ సమావేశంలో కీలక నిర్ణయం

- మొదటి పేజి తరువాయి

చేసి, పర్యాటకులను ఆకర్షించేలా పార్కులను ఏర్పాటు చేయాలని సూచించారు.

**56వ సీఆర్డీఏ అథారిటీ ఆమోదించిన అంశాలు**

అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ 2 ఎకరాల పరిధిలో రూ.103.96 కోట్లతో రీసెర్చ్ సెంటర్

అఖిల భారత సర్వీసు అధికారుల భవనాలకు అదనపు సౌకర్యాల కల్పనకు రూ.109 కోట్ల కేటాయింపు.

శాఖమూరు గ్రామంలో 23 ఎకరాల్లో ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భవనాల నిర్మాణం.

హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు తుళ్లూరులో 6 ఎకరాలు కేటాయింపు.

8400 క్యూసెక్కుల కెపాసిటీతో రూ.444 కోట్లతో ఫ్లడ్ పంపింగ్ స్టేషన్ ఏర్పాటు.

ఎల్పీఎస్ జోన్-8లో లే-అవుట్ల అభివృద్ధికి రూ.1358 కోట్లు కేటాయింపు.

202 ఎకరాల భూమి జరీబు లేదా మెట్ట ప్రాంతమా అని నిర్ధారణకు రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు. వ్యవసాయం, ఉద్యానవనం, భూగర్భ జలాలు, రెవెన్యూ, సర్వే విభాగాలకు చెందిన అధికారులతో కమిటీ ఏర్పాటు.

ఈ సమావేశంలో మంత్రి నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, సీఆర్డీఏ, ఏడీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సోనియా, రాహుల్ గాంధీలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నాయకు లు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలతో ఈడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి ట్రయల్ కోర్టు నిరాకరించింది. ఈ తీర్పును ఈడీ ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసింది. దీంతో రాహుల్, సోనియా గాంధీతో పాటు ఈ కేసులోని ఇతరులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.నేషనల్ హెరాల్డ్ పత్రికను నడిపే ఏజేఎల్‌కు కాంగ్రెస్ పార్టీ రూ.90 కోట్ల రుణం అందించింది. అందుకు బదులుగా ఏజేఎల్ కంపెనీ ఆస్తులను తమ ఆధీనంలోకి తీసుకుంది. అయితే ఈ వ్యవహారంలో సోనియా, రాహుల్, ఇతర కాంగ్రెస్ నేతలు మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండేజ్, సుమన్ దూబే తదితరులు మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఈడీ ఆరోపిస్తోంది.ఏజేఎల్ కంపెనీ ఆస్తులను స్వాధీనం చేసుకున్న యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాన వాటాదారులుగా ఉన్నారు. ఈ సంస్థ కేవలం రూ.50 లక్షలు చెల్లించి ఏజేఎల్‌కు చెందిన సుమారు రూ.2 వేల కోట్ల విలువైన ఆస్తులు పొందారని ఈడీ తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది.

# మాస్కోలో కారు బాంబు దాడి.. రష్యాకు చెందిన కీలక జనరల్ మృతి

- మొదటి పేజి తరువాయి

చెందారు. ఈ విషయాన్ని రష్యా దర్యాప్తు సంస్థ వెల్లడించింది. రష్యా సాయుధ దళాల జనరల్ స్టాఫ్‌కు చెందిన ఆపరేషనల్ ట్రైనింగ్ డైరెక్టర్ అధిపతి లెఫ్టినెంట్ జనరల్ ఫనిల్ సర్వరోవ్, బాంబు దాడి ఘటనలో తీవ్ర గాయాలు కావడంతో మరణించినట్లు ఆ సంస్థ తెలిపింది.ఆయన కారు కింద అమర్చిన పరికరం పేలడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. అపార్టుమెంట్ దగ్గర కారు పార్కింగ్ ప్రాంతంలో జరిగిన ఈ దాడి వెనుక ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ హస్తం ఉన్నట్లు రష్యా అధికారులు అనుమానిస్తున్నారు. ఆ దిశగా అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

గత మూడేళ్లుగా రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఈ యుద్ధాన్ని ఆపేందుకు వివిధ దేశాలు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఉద్రిక్తతలు మాత్రం తగ్గడం లేదు. ఇటీవల కాస్పియన్ సముద్రంలోని రష్యా కీలక చమురు క్షేత్రంపై ఉక్రెయిన్ డ్రోన్ దాడులు నిర్వహించింది. మున్ముందు మరిన్ని దాడులు చేస్తామని కూడా హెచ్చరించింది.

# నంది అవార్డులపై కీలక ప్రకటన చేసిన మంత్రి కందుల దుర్గేశ

టాలీవుడ్ కి ఏపీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ గుడ్ న్యూస్ చెప్పారు. ఉగాది నాటికి నంది అవార్డులు, నంది నాటకోత్సవాలు నిర్వహించాలని కూటమి ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా దీనికి సానుకూలంగా ఉన్నారని చెప్పారు. సినీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలోనే కీలక సమావేశం నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. తొలుత సినిమాటోగ్రఫీ, హోంశాఖల నేతృత్వంలో ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహిస్తామని... ఏపీలో షూటింగులు, సినిమా టికెట్ రేట్లు, హై బడ్జెట్ సినిమాల టికెట్ ధరలపై చర్చిస్తామని చెప్పారు. ఆ సమావేశం అనంతరం సినీ ప్రముఖులతో సమావేశం నిర్వహిస్తామని, ఆ సమావేశాలకు సంబంధించిన తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. ఏపీలో షూటింగ్ చేసుకునే సినిమాలకు మరింత ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు.

# ట్రావెల్ వ్లాగర్ స్వాతి రోజాను అభినందించిన పవన్ కల్యాణ్...

- మొదటి పేజి తరువాయి

సాహస యాత్ర వివరాలు అడిగి తెలుసుకుని, భవిష్యత్ ప్రయాణాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. దేశవ్యాప్త పర్యటనలో భాగంగా కొన్ని వారాల క్రితం స్వాతి రోజా శ్రీశైలం సందర్శించారు. ఆ సమయంలో ఆమెకు వసతి, భద్రత పరంగా కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న పవన్ కల్యాణ్ వెంటనే స్పందించి, ఆమెకు శ్రీశైలంతో పాటు తిరుమల, శ్రీకాళహస్తి, విజయవాడ కనకదుర్గ ఆలయాల్లో ప్రత్యేక దర్శనం కల్పించేలా ఏర్పాట్లు చేశారు.విజయవాడలో దుర్గమ్మ దర్శనం పూర్తి చేసుకున్న అనంతరం స్వాతి నేరుగా పవన్ కల్యాణ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీశైలంలో తనకు ఎదురైన అనుభవాలను ఆమె పవన్‌తో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బైక్ రైడింగ్, మోటార్ సైకిళ్లపై తనకున్న ఆసక్తిని స్వాతితో పంచుకున్నారు.

# మేక తలలు నరికి, రక్తాభిషేకాలు చేయిస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

రప్పా రప్పా అంటూ ఫ్లెక్సీలు పెట్టిస్తున్నారని విమర్శించారు. మేక తలలు నరికి, రక్తాభిషేకాలు చేయిస్తూ వారిలో నేర ప్రవృత్తిని పెంపొందిస్తున్నారని దుయ్యబట్టారు. రౌడీ మూకలను కంట్రోల్ చేయడం, శాంతిభద్రతలను కాపాడటం పోలీసులకు సవాలుగా మారిందని అన్నారు. వైద్య కళాశాలల పీపీపీ విధానంలో భాగస్వాములైన వారిని అరెస్ట్ చేస్తామని జగన్ వార్నింగ్ ఇవ్వడాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లోనే వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పారని, వచ్చే ఎన్నికల్లో కూడా మరోసారి బుద్ధి చెబుతారని అన్నారు.

రాష్ట్రాన్ని గంజాయి రహితంగా మార్చేందుకు ఈగల్ టీమ్ ను ఏర్పాటు చేశామని అనిత చెప్పారు. గంజాయి సాగును జీరోకు తీసుకొచ్చామని తెలిపారు. గంజాయి రవాణా చేసేవారిని పట్టుకుని కేసులు పెడుతున్నామని చెప్పారు. వైసీపీ నాయకులపై తాము కక్ష పెట్టుకోలేదని... కక్షసాధింపులకు పాల్పడితే వైసీపీ నాయకులు రోడ్లపై తిరుగుతారా? అని ప్రశ్నించారు.

# అంగన్వాడి వర్కర్లకు స్మార్ట్ పోన్లు అందజేత.



**అరకులోయ పెన్ పవర్ 22:**అరకు మండలం కేంద్రం గల లోతేరు గ్రామపంచాయతీ పరిధి అంగన్వాడి వర్కర్లకు కూటమి ప్రభుత్వం కేటాయించిన స్మార్ట్ ఫోన్ లను సోమవారం లోతేరు గ్రామపంచాయతీ సర్పంచ్ గుబాయి కళావతి చేతుల మీదుగా ఫోన్లు పంపిణీ చేపట్టారు.కూటమి ప్రభుత్వం ద్వారా ఇచ్చిన స్మార్ట్ పోన్లు అంగన్వాడి వర్కర్లకు పంచాయతీ సర్పంచ్ గుబాయి కళావతి అంగన్వాడి కార్యకర్తలకు వర్కర్లకు స్మార్ట్ ఫోన్లు అందజేశారనీ స్థానిక గ్రామస్తులు సోమవారం ఒక పత్రిక ప్రకటనలో స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాంగి .అప్పలనాయుడు, మాజీ వార్డ్ మెంబర్ వెంకటరావు, సచివాలయ సిబ్బంది, నాగమణి, సోశీల, బినోని, నర్సమ, వార్డు మెంబర్లు, అంగన్వాడి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ముడసర్లోవ పార్కులో పెరికి కుల వన సమారదనన



**విశాఖ తూర్పు,పెన్ పవర్, డిసెంబరు 22:**ఆకిరెడ్డి జగదీష్ అధ్యక్షతన పెరికి కుల సమారాధన ముడసర్లోవ పార్కు వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర సంఘ అధ్యక్షులు కత్తిక రాఘవరావు, జనరల్ సెక్రటరీ నరిశెట్టి చంద్రశేఖర్,కోశాధికారి రావి సూర్యనారాయణ,విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మా త్రిమూర్తులు,నట్టి రామమోహనరావు,దిద్ది రమేష్,పెండ్యాల శ్రీనివాస్, రావి కృష్ణారావు,ముడిదాన వెంకట అప్పారావు,కొమ్మా గుప్తా ప్రసాద్ పాల్గొనగా సుమారు 3000మంది పెరిక కులస్తులు,పాల్గొని సన్మాన సత్కారాలతో,ఆటపాటలతో ఆద్యంతం ఆహ్లాదకరంగా వనభోజనం కార్యక్రమాన్ని సంప్రదాయ బద్దంగా నిర్వహించారుపెద్దలందరూ తమ కులానికి కమ్యూనిటీ భవనం నిర్మాణానికి స్థలం ఏర్పాటు చెయ్యాలని తీర్మానిస్తూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మెడికల్ ఎడ్యుకేషన్ జీవోల అమలులో లోపాలకు చోటు లేదు

**సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ చైర్మన్ తోట త్రిమూర్తులు**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 22 :**రాష్ట్రంలోని మెడికల్ ఎడ్యుకేషన్ విభాగంలో ప్రభుత్వం జారీ చేసిన జీవోలు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో అమలవ్వాలని, అమలులో ఎలాంటి లోపాలు లేదా జాప్యాలకు అవకాశం ఉండరాదని ఆంధ్రప్రదేశ్ శాసనసభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ గౌరవ చైర్మన్ తోట త్రిమూ ర్తులు స్పష్టం చేశారు.సోమవారం సాయంత్రం విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమా వేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో, హెచ్.ఐ.వి మరియు ఎయిడ్స్ (నివారణ మరియు నియంత్రణ) చట్టం%-%2017 అమలు తీరుపై రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి వైద్యాధికారులతో కమిటీ సభ్యులు బండారు శ్రావణి శ్రీ, కన్నా లక్ష్మీనారాయణలతో కలిసి చైర్మన్ సమగ్రంగా చర్చించారు.ఈ సంద ర్భంగా మెడికల్ ఎడ్యుకేషన్ విభాగానికి సం బంధించిన ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల అమలు స్థితిగతులపై అధికారుల నుంచి వివరా లు సేకరించారు. ఎయిడ్స్ రిహాబిలిటేషన్ కేంద్రాల్లో హెచ్.ఐ.వి బాధితులకు అందిస్తున్న వైద్య సేవలు, మందుల పంపిణీ, ఉపాధి అవ కాశాలు, బీమా, గృహ వసతి, విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలతో పాటు వ్యాధి వ్యాప్తి నివారణకు చేపడుతున్న ప్రచార కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.చైర్మన్ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ, ముఖ్యంగా పీజీ వైద్య విద్యా ర్థులకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలు క్షేత్రస్థాయిలో ఎంతవరకు అమల వుతున్నాయనే అంశంపై లోతుగా చర్చించినట్లు తెలిపారు. శాసనసభలో ఆమోదించిన చట్టా లు, ప్రభుత్వం జారీ చేసిన జీవోలు ఆయా విభాగాల్లో సక్రమంగా అమలవుతున్నాయా లేదా అనే అంశాన్ని కమిటీ పర్యవేక్షిస్తోందని చెప్పారు. నిబంధనల అమలులో ఎక్కడైనా లోపాలు లేదా జాప్యం ఉంటే వాటిని వెంటనే సరిదిద్దాలని అధికారులకు ఆదేశించినట్లు వెల్లడించారు.కేవలం కార్యాలయ సమీక్షలకే పరిమితం కాకుండా, అవసరమైతే ఆసుపత్రుల ను స్వయంగా సందర్శించి వాస్తవ పరిస్థితు లను ప్రత్యక్షంగా పరిశీలిస్తామని చైర్మన్ తెలి పారు. అలాగే ఎయిమ్స్ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలతో సంబంధించి అందుతున్న సహకారం, వాటి పురోగతిపై కూడా చర్చ జరిగినట్లు పేర్కొ న్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిం చడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా మెడికల్ ఎడ్యుకేషన్ విభాగం పారదర్శకంగా పనిచేయా ల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. జీవోల అమలుకు సంబంధించిన నివేదికలను అధికా రులు కమిటీకి సమర్పించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏపీ శాసనసభ అసిస్టెంట్ సెక్రటరీ వి. విశ్వనాథం, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెక్రటరీ సౌరబ్ గౌర్, జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఏపీ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె. నీలకాంతరెడ్డి, పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ కె. పద్మావతి, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రఘునందన్, ఆంధ్ర మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.ఎస్.ఎం. సంధ్యాదేవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జగదీశ్వరరావు తదితర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ సర్వసభ సమావేశం



**చింతపల్లిలోనే కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలి.**

**సర్వసభలో ఏకగ్రీవ తీర్మానం- ఎంపీపీ అనూష దేవి.**

**చింతపల్లిపెన్ పవర్ డిసెంబర్ 22:-** చింతపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో సిహెచ్ సీతామహాలక్ష్మి అధ్యక్షతన సోమవారం జరిగిన సర్వసభ సమావేశంలో ఈ అంశంపై విస్తృత చర్చ జరిగింది. మండలంలోని గిరిజన కాఫీ రైతులకు నేరుగా ప్రయోజనం చేకూరే విధంగా చింతపల్లిలోనే కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని మండల పరిషత్ సర్వసభ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ తీర్మానాన్ని చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు మద్దతుతో ఆమోదించారు. సందర్భంగా ఎంపీపీ అనూష దేవి మాట్లాడుతూ గిరిజన రైతులు కష్టపడి పండించిన కాఫీని మైదాన ప్రాంతాలకు తరలించి ప్రాసెసింగ్ చేయించుకోవాల్సి రావడం వల్ల రవాణా ఖర్చులు, మధ్యవర్తుల దోపిడీతో తీవ్ర నష్టాలు ఎదురవుతున్నాయని తెలిపారు. చింతపల్లిలోనే కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటైతే నాణ్యత పెరిగి, గిరిజన రైతులకు గిట్టుబాటు ధరలు లభిస్తాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం కాఫీ ప్రాసెసింగ్ యూనిట్‌ను మైదాన ప్రాంతాల్లో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయన్న సమాచారం తమ దృష్టికి వచ్చిందని, అయితే కాఫీ ఉత్పత్తి అధికంగా ఉన్న కాఫీ-12 ప్రాంతమైన చింతపల్లిలోనే యూనిట్ ఏర్పాటు చేయాలని సమావేశంలో సభ్యులంతా ఏకగ్రీవంగా తీర్మానించారని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి మధుసూదనరావు మాట్లాడుతూ

గిరిజన రైతులకు పంటల సాగుకు అవసరమైన తర్ఫణాలు, పరికరాలు సబ్సిడీపై అందజేస్తామని చెప్పారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ఆర్గానిక్ పద్ధతుల్లో పంటలు సాగు చేయాలని, అవకాడో, డ్రాగన్ ఫ్రూట్, లిచ్చి వంటి విలువైన పంటల మొక్కలను ఆసక్తి ఉన్న రైతులకు అందజేస్తామని తెలిపారు. పండుగలోగా కాఫీ కొనుగోళ్లు పూర్తి చేయాలని, రైతులందరికీ ఆర్గానిక్ ధ్రువపత్రాలు జారీ చేయాలని సూచించారు. కొండవంచుల జిసిసి డిపోలో బియ్యం పంపిణీలో తీవ్ర అవకతవకలు జరుగుతున్నాయని, బస్తాల్లో 50 కేజీల బియ్యం ఉండటం లేదని కొండవంచుల ఎంపిటిసి సభ్యుడు సెగ్గె సత్తిబాబు సమావేశంలో ఫిర్యాదు చేశారు. దీనిపై జిసిసి అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని సభ్యులు డిమాండ్ చేశారు. మండల స్థాయి సమావేశాలకు కొంతమంది అధికారులు హాజరుకాకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, దీనిపై అల్లూరి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని ఎంపీపీ అనూష దేవి ఎంపీడీవోను ఆదేశించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ కె. శంకరరావు, వైస్ ఎంపీపీ వెంగళరావు, సిడిపిఓ శ్రీదేవి, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా పారదర్శక అమలు చేయాలి ప్రభు త్వ విప్ గణబాబు



**ములగాడ, పెన్ పవర్, డిసెంబర్ 22 :**విశాఖపట్నం: ప్రభుత్వ విప్ గణబాబు అధ్యక్షతన 58, 59, 60 వార్డుల సచివాలయ సిబ్బంది, అధికారులు, పార్టీ క్యాడర్‌తో డిన్నర్ విత్ ఆఫీస ర్స్ అండ్ క్యాడర్ కార్యక్రమం సోమవారం మరిడిమాంబ కళ్యాణ మండపం హాల్‌లో ఆత్మీయ వాతావరణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు పార దర్శకంగా అమలై అర్హులైన ప్రతి ఒక్కరికీ తప్ప కుండా చేరేలా సచివాలయ సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అన్ని సంక్షేమ పథకాలపై జారీ అయిన జీవోలపై పూర్తి అవగాహన కలిగి ఉండి, ప్రజలకు సరైన సమా చారం అందించాలని అన్నారు. ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పెరగేలా అధికారులు సమ న్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాము, ఎమ్మార్వో రమేష్, 59వ వార్డు సూరి సురేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు, సివిల్ సప్లయర్స్ ఏఎస్ఓ, ఎలక్ట్రికల్ ఇంజినీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే బీజేపీ నాయకులు పలమరశెట్టి శ్రీను, 58వ వార్డు కోరాడ శ్రీనివాస్, శ్రీరామ్ ఉమామహేశ్వరి, పోతావత్తులు శ్రీను, 60వ వార్డు మాతా శ్రీను, 59వ వార్డు అధ్యక్షులు హరి, టి ఎన్ టి యు సి అధ్యక్షులు నక్క లక్ష్మణరావు, మిత్తిరెడ్డి శంకర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, పార్టీ క్యాడర్ పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమం అధికారులూ క్యాడర్ మధ్య సమన్వయం మరింత బలోపేతం చేసేలా విజయవంతంగా ముగిసింది.

# ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారమే లక్ష్యం



- అనకాపల్లి జిల్లా ప్రజా ఫిర్యాదుల వేదికలో 36 ఫిర్యాదుల స్వీకరణ
- 7 రోజుల్లో విచారణ పూర్తి చేయాలని అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశాలు

**అనకాపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 22 :**అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా స్వయంగా పాల్గొని ప్రజల నుండి మొత్తం 36 ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణలో ఎక్కువగా భూ వివాదాలకు సంబంధించిన సమస్యలే నమోదయ్యాయి. అందులో
భూ తగాదాలు 25, మోసపూరిత వ్యవహారాలు 1, ఇతర శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు 10 గా ఉన్నట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఫిర్యాదుదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. ప్రతి ఫిర్యాదుపై లోతైన విచారణ జరపాలని, వాస్తవాలను నిష్పక్షపాతంగా నిర్ధారించాలని సంబంధిత పోలీసు అధికారులు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

"ప్రతి ఫిర్యాదుపై 7 రోజుల్లోపు పూర్తి స్థాయి విచారణ చేపట్టి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలి. చేపట్టిన చర్యలపై నివేదికను తప్పనిసరిగా జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలి," అని ఎస్పీ గారు అధికారులను ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ

"ప్రజలకు వేగవంతమైన, న్యాయసమ్మతమైన పరిష్కారం అందించడమే పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యత. ప్రజా సమస్యలను చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు అనకాపల్లి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల వేదిక ద్వారా సామాన్య ప్రజలకు నేరుగా ఉన్నతాధికారులను సంప్రదించే అవకాశం లభిస్తుందని, ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం. దేవ ప్రసాద్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖ వేదికగా పీసా మహోత్సవ్

**10 రాష్ట్రాల 1500 మంది క్రీడాకారుల సందడి**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 22 :**పీసా షెడ్యూల్డ్ ప్రాంతాల్లో పంచాయతీల విస్తరణ (పీసా) చట్టం చట్టం 1996 వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 23, 24 తేదీల్లో విశాఖపట్నం వేదికగా ఘనంగా పీసా మహోత్సవ్ నిర్వహించనున్నట్లు కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ముక్తా శేఖర్, ఏపీ పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ వెల్లడించారు. పది రాష్ట్రాల నుంచి సుమారు 1500 మంది క్రీడాకారులు ఈ మహోత్సవంలో పాల్గొననున్నారని తెలిపారు.
సోమవారం సాయంత్రం స్థానిక పోర్టు స్టేడియం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఈ సంద ర్భంగా పీసా మహోత్సవ్ మాస్కట్‌గా కృష్ణజిం కను ఆవిష్కరించడంతో పాటు, పీసా రన్ టీషర్టులు, టోపీలు విడుదల చేసి, మహోత్సవ బెలూన్‌ను ఎగురవేశారు.ముక్తా శేఖర్, కృష్ణతేజ మాట్లాడుతూ పీసా మహోత్సవ్‌లో కబడ్డీ, ఆర్చ రీ వంటి క్రీడాపోటీలతో పాటు గిరిజన సంస్కృ తి, సంప్రదాయాలను ప్రతిబింబించే కార్యక్రమా లు నిర్వహించనున్నట్లు తెలిపారు.23వ తేదీ ఉదయం 6 గంటలకు ఆర్కే బీచ్ రోడ్డులో 10కే పీసా రన్ జరుగుతుందని చెప్పారు. అనంతరం ఉదయం 9 గంటలకు పోర్టు ఇండోర్ స్టేడియం లో కబడ్డీ సెమీఫైనల్ మ్యాచ్‌లు ప్రారంభమవు తాయని తెలిపారు. ఉదయం 10 గంటల నుం చి క్రికెట్ స్టేడియంలో మహిళలు, పురుషుల జట్ల ఆధ్వర్యంలో ఆర్చరీ పోటీలు నిర్వహించ నున్నట్లు వివరించారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి క్రీడాకారులు, అధికారులు, గిరిజనుల భాగస్వామ్యంతో డెమో క్రీడాపోటీలు జరుగుతాయని పేర్కొన్నారు.24వ తేదీ ఉద యం 11 గంటల నుంచి కళావాణి స్టేడియంలో వివిధ రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వ హించనున్నట్లు తెలిపారు. రెండు రోజుల పాటు గిరిజనులు తయారు చేసిన హస్తకళా వస్తువు లతో కూడిన స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.
పీసా చట్టం ఆత్మను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా ఈ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామ ని, ప్రజలంతా భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముక్తా శేఖర్, కృష్ణతేజ పిలుపునిచ్చారు.

# మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకరం గా నీరుగార్చే కుట్రలను ఖండించండి (సిపిఐ, సిపిఎం ).



సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి అప్పల నరసయ్య

**పాడేరు , పెన్ పవర్, డిసెంబర్ 22:** వామపక్షాల రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు సిపిఐ, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాడేరు మండలం పాడేరు ఐటీడీఏ రేకుల కోలనీ గ్రామంలో నిరసన కార్యక్రమం ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి అప్పలనరసయ్య, సిపిఐ పార్టీ జిల్లా సమితి కూడ రాధాకృష్ణ మాట్లాడుతూ : గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు కనీస ఉపాధిని కల్పించేందుకు ఏర్పాటు చేసిన మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకరం గా నీరుగార్చే కుట్రలను ప్రతిఘటించాలని పిలుపు నిచ్చారు. ఆదివాసీ ప్రజలు, పేదలకు జరుగుతున్న అన్యాయాలపై సమగ్రమైన వివరాలతో ఆయన విమర్శించారు. 2005 సంవత్సరం వామపక్ష ఉద్య మాల ఒత్తిడితో తీసుకొచ్చిన ఈ చట్టాన్ని కేంద్రం సాధారణ సంక్షేమ పథకంగా మార్చే ప్రయాత్నాలు చేయడాన్ని ఆయన ఖండించారు. వ్యవసాయ సం క్షోభంలో కనీసం 200 పనిదినాలు కల్పించాలని రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసీ ప్రాంతాల్లో ఈ చట్టం అమలు లోపాలను ఎత్తిచూపుతూ అల్లూరి జిల్లాలోని ఆదివాసీలు, పేద వ్యవసాయ కూలీలు

ఎదుర్కొంటున్న అన్యాయాలను ఆయన వివరిం చారు. ఆదివాసీ ప్రాంతాల్లో వ్యవసాయం అటవీ ఉత్పత్తులపై ఆధారపడిన పేదలకు చట్టం జీవనా ధారమణి, మోదీ ప్రభుత్వం భూస్వాములు,పెత్తం దార్ల ఒత్తిళ్లుకు తలొగ్గి ఉపాధి పథకాన్ని దీన్ని నీరుగార్చుతుందని ఆయన విమర్శించారు. అదేవిధంగా పాడేరు ఐటీడీఏ రేకుల కోలన్ని గ్రామ ఉపాధి హామీ కూలీలకు సంవత్సరం నుండి ఉపాధి హామీ డబ్బులు పడలేదని, తక్షణమే బకాయి డబ్బులు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. సీపీ ఎం జిల్లా కమిటీ సభ సభ్యుడు దాసు, సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు చంటిబాబు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చిన్నారావు, సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు కృష్ణ, ఉపాధి కూలీలు మచ్చమ్మ, దేవి, కాసులమ్మ, తదితరలు పాల్గొన్నారు.

## అరకు కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు -చిక్కామగాళురు కాఫీ రీచార్జ్ సెంటర్ శత దినోత్సవ వేడుకల్లో వెల్లడి.

జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్.



**పాడేరు, పెన్ పవర్,డిసెంబర్ 22:**కర్ణాటకలోని చిక్కమగళూరు జిల్లాలో ఉన్న సెంట్రల్ కాఫీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్. 1925లో స్థాపించబడిన సెంట్రల్ కాఫీ రీసెర్చ్ ఇనిస్ట్యూట్, కాఫీ పరిశోధనలో వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారన్నారు.

అల్లూరి జిల్లా అరకు కాఫీ అభివృద్ధి, భవిష్యత్తు ?అనుభవాల కలెక్టర్ కాఫీ సాగులో వస్తున్న ఆధునిక పోకడలుపై సాంకేతికతను వివరించారు లించారు.

. అరకు కాఫీ – ఫ్యూచర్ ప్లాన్ భవిష్యత్తు ప్రణాళికతో

అరకు కాఫీని ప్రపంచ స్థాయికి గుర్తింపు ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో పోటీ పడేలా అరకు కాఫీ నాణ్యతను మరింత పెంచడంపై దృష్టి సారించామన్నారు.

ప్రాసెసింగ్ యూనిట్లు,కాఫీ గింజల ప్రాసెసింగ్ కోసం అత్యాధునిక యంత్రాలను అందుబాటులోకి తీసుకురావడం.

గిరిజన రైతులకు శిక్షణ,సాగు పద్ధతుల్లో మెళకువలు నేర్పించి, దిగుబడి పెంచడం ద్వారా గిరిజన రైతుల ఆదాయాన్ని పెంచడం లక్ష్యంగా

గ్లోబల్ బ్రాండింగ్లో అరకు కాఫీ' బ్రాండ్ను మరింతగా ప్రమోట్ చేసి, విదేశీ ఎగుమతులను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు.

చిక్కమగళూరు రీసెర్చ్ సెంటర్లో నేర్చుకున్న కొత్త పద్ధతులను అరకు ప్రాంతంలోని వాతావరణానికి అనుగుణంగా అమలు చేయడం పై దృష్టి పెడతామన్నారు.

ఈ పర్యటన ద్వారా అరకు కాఫీ రంగానికి కొత్త ఊపు లభిస్తుందని, పరిశోధనా సంస్థల సహకారంతో స్థానిక రైతులకు మేలు జరుగుతుందని మా జిల్లా తరపున,మా కాఫీ రైతుల తరపున అభినందనలు తెలియజేశారు.

## 87వ వార్డ్ పరిధి మీసేవ గ్రౌండ్ లో ఆధార్ కేంద్రం ఏర్పాటు

* ముఖ్య అతిథి గా టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం



**కూర్మన్నపాలెం : పెన్ పవర్ ,డిసెంబర్ 22 :**మహా విశాఖ నగర పాలక సంస్థ 87వ వార్డ్ పరిధిలో మీసేవ గ్రౌండ్ లో నూతనంగా ఆధార్ కేంద్రం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రజలు ఆధార్ మార్పులు చేర్పులు చేసుకోవడానికి టౌన్ వెళ్లాల్సి వస్తుందని. 85,86,87 వార్డు ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఆధార్ కేంద్రం నా వార్డులో ప్రారంభించడం శుభ సూచకమని, ప్రజలు ఈ ఆధార్ కేంద్రాన్ని వినియోగించుకొవాలని కోరారు. ఇంత మంచి కార్యక్రమంలో నన్ను భాగస్వామి చేసిన వారికీ ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు,రాజన్ రాజు, బాల్రెడ్డి సత్యారావు,కర్రీ దసింద్రా, బొడ్డ గోవింద, కోమటి శ్రీనివాసరావు,రౌతు గోవింద రావు, కళ్యాణ్ చక్రవర్తి, బాలరాజు,నూకరాజు, కనకరాజు, ఢిల్లీశ్వరరావు, పి. ఎన్. రావు,ఉమా మహేశ్వర్రావు, వి. సూర్యారావు, అగనపూడి పైడిమాంబ ఆర్మీ టైగెర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ దువ్వాడలో మూడు రోజుల పాటు స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై సదస్సు



**గాజువాక : పెన్ పవర్ , డిసెంబర్ 22**

విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆటోనమస్, దువ్వాడలోని బేసిక్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ విభాగం ఆధ్వర్యంలో స్థిరమైన భవిష్యత్తు కోసం విద్య స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల అవగాహన అనే అంశంపై మూడు రోజుల సదస్సు డిసెంబర్ 19 నుండి 22 వరకు విజయవంతంగా నిర్వహించారు.

ఈ సదస్సు విజ్ఞాన్ గ్రూప్ చైర్మన్ డా. ఎల్. రాథయ్య పర్యవేక్షణలో, ఉపాధ్యక్షుడు ఎల్. శ్రీకృష్ణ దేవరాయులు ఆధ్వర్యంలో జరిగింది. సీఈఓ ఎన్. శ్రీకాంత్, రెక్టర్ డా. వి. మధుసూదన రావు, ప్రిన్సిపల్ డా. జె. సుధాకర్ సహపోషకులుగా వ్యవహరించారు.

ఈ సదస్సుకు బేసిక్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డా. టి.వి.ఎస్.పి.వి. సత్య గురు అకడమిక్ నాయకత్వం వహించగా, డా. ఎస్. రవి కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ బి ఎస్ అండ్ హెచ్ సదస్సు కన్వీనర్గా వ్యవహరించారు. డా. టి. లక్ష్మణరావు, డా. కె. రామప్పాడు, డి.వి.జి.ఆర్.కె. శివకుమార్ లు నిర్వాహక సహకారం అందించారు.

ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ దిలీప్ కుమార్ మిశ్రా, ప్రొఫెసర్ సత్యనారాయణ భూయాన్ సిక్షా ఓ అనుసంధాన్, భువనేశ్వర్ మరియు డా. కె. రాఘవేంద్ర కుమార్ క్లెఫ్ యూనివర్సిటీ నిపుణుల ఉపన్యాసాలు ఇచ్చారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు మరియు జాతీయ అభివృద్ధి కార్యక్రమాలపై విలువైన అవగాహన అందించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా. జె. సుధాకర్, రెక్టర్ డా. వి. మధుసూదన రావు, డా. టి.వి.ఎస్.పి.వి. సత్య గురు, విభాగాధిపతులు మరియు అధ్యాపకులు అతిథి వక్తలను ఘనంగా సత్కరించి, వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు

## ముంచంగిపుట్టు నూతన ఎస్సైగా పి నాని

సోమవారం పదవి బాధ్యతలు స్వీకరణ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబరు 22.**ముంచంగిపుట్టు పోలీస్ స్టేషన్లో సోమవారం నూతన ఎస్సైగా పి నాని బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై జె రామకృష్ణ విజయనగరం జిల్లాలో బదిలీపై వెళ్లారు. నూతన ఎస్సై సోమవారం పాత్రికేయులతో మాట్లాడుతూ.. ఆదివాసి గిరిజన ప్రాంతంలో విధులు నిర్వహించటం సంతోషకరమన్నారు. మండల కేంద్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు ఎటువంటి తారతమ్యత లేకుండా విధులు నిర్వహిస్తానన్నారు. మండల కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణ, వారపు సంతలో వస్తున్న వాహనాల నిలుపుదలపై దృష్టి, గంజాయి నిర్మూలన, క్రయవిక్రయాలు, కూంబింగ్ తదితర ఉద్యోగ బాధ్యత నిర్వహణలో బాధ్యత వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రథమ చికిత్స పై అవగాహన కార్యక్రమం



ఫస్ట్ ఎయిడ్ ట్రైనర్ ఎండి రహమతుల్లా

**విశాఖ తూర్పు,పెన్ పవర్, డిసెంబరు 22:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సెయింట్ జోసెఫ్ కాలేజీ ఫర్ ఉమెన్స్ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు ప్రథమ చికిత్స పై అవగాహన సదస్సు నిర్వహించారు. సెయింట్ జోసెఫ్ మహిళ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ షైజీ మరియు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ హేమ వీరి ఆదేశాల మేరకు బయో కెమిస్ట్రీ విభాగ అధిపతి మరియు రేంజర్స్ లీడర్ డాక్టర్ మేరీ అనుపమ ఆధ్వర్యంలో కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స ట్రైనింగ్ ప్రోగ్రామ్ కు ముఖ్య అతిథిగా ఇండియా రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ మెంబర్ మరియు ఫస్ట్ ఎయిడ్ ట్రైనర్ ఎండి రెహమతుల్లా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవసతు ఎవరికైనా ఏమి అయినా ప్రమాదం జరిగితే డాక్టర్ దగ్గర తీసుకువెళ్ళడానికి మందు చేసే చికిత్స ప్రథమ చికిత్స ప్రతి ఒక్కరు ప్రథమ చికిత్స నేర్చుకోవడం జీవితంలో ఎంతో ముఖ్యం అని తెలిపారు. ఈ సందర్భంగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ డాక్టర్ మారుతి హరీష్ కుమార్ మాట్లాడుతూ ప్రథమ చికిత్స ప్రోగ్రామ్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కి మాత్రమే కాదు ప్రతి విద్యార్థి తప్పనిసరిగా తెలుసుకోవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైనింగ్ కౌన్సిలర్ గుండి జానకీ రాము,డాక్టర్ భాస్కర్ సుధా, డాక్టర్ జయలక్ష్మి,మౌసమి, రేంజర్ టీమ్ మరియు కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఏజెన్సీను వణికిస్తున్న చలిపులి



బయటకి రావటానికి భయపడుతున్న ప్రజలు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 22.**

ఏజెన్సీలో చలిపులి వణికిస్తోంది. ముంచంగిపుట్టు మండలంలో చలి తీవ్రత రోజురోజుకి పెరుగుతూనే వస్తుంది. సోమవారం 10 గంటలు కావస్తున్నా చలిగాలులు వీస్తూ మంచు ముసుగులో మండలం దర్శనమిచ్చింది. కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతుండడం, తీవ్రమైన చలిగాలులతో మండల ప్రజలు గజగజ వణికిపోతున్నారు. ఉన్నిదుస్తులు ధరించినప్పటికీ చలి నుండి ఉపశమనం పొందలేక కట్టెలు కాల్చి చలి కాచుకొనే పరిస్థితి నెలకొంది. పాఠశాలకు చదువుకునే విద్యార్థిని విద్యార్థులు చలి తీవ్రతతో గజగజ వణుకుతూ పాఠశాలలకు బయలు దేరుతున్నారు. ఆదివారం, సోమవారం వారపు సంతలకు వెళ్లే వాహనాలు ఉదయకాలంలో లైట్లు వేసుకొని వెళ్లే పరిస్థితి నెలకొంది. దట్టమైన మంచులో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నడు లేని విధంగా మండలంలో చలి తీవ్రత విపరీతంగా పెరిగి పోవడంతో వ్యాపారస్తులు, ఉద్యోగులు వ్యవసాయదారులు, కూలి పనికి పోయేవారు వణికి పోతున్నారు. రోజు రోజుకి చలి తీవ్రత పెరుగుతుండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నా పరిస్థితి నెలకొంది. చిన్నపిల్లలు, వృద్ధులు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

## బ్యాంక్ సేవలను వినయోగించుకోండి



**కూర్మన్నపాలెం : పెన్ పవర్ ,డిసెంబర్ 22**

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర సేవలను ఆంధ్రప్రదేశ్లో విస్తృత పరిచే క్రమంలో భాగంగా కూర్మన్నపాలెంలో నూతన శాఖను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులు విశాఖపట్నం మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ అడిషనల్ జనరల్ మేనేజర్ బాలోజి , బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర జోనల్ మేనేజర్ వైద్యనాథ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఫైనాన్స్ ఎస్.వి.రమణమూర్తి చేతుల మీదగా రిబ్బన్ కట్ చేసి బ్యాంకు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో బ్యాంకు సేవలను విస్తృత పరుస్తూ కుర్మాణాపాలెంలో బ్యాంకును ప్రారంభించినట్లు తెలిపారు. ఈ బ్యాంకుతో రాష్ట్రంలో 51వ బ్రాంచగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు...బ్యాంక్ అఫ్ మహారాష్ట్ర సుమారు 5800 కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయని వెల్లడించారు. స్థానికంగా ఉన్న రైతులు,కార్మికులు బ్యాంకు యొక్క సేవలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ,స్థానిక బ్రాంచ్ మేనేజర్ పి. మురళీమోహన్, విశాఖ జిల్లా చీఫ్ మేనేజర్ నాగేశ్వరరావు, గాజువాక బ్రాంచ్ మేనేజర్ ఎస్. అప్పారావు , బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దామనపల్లి పంచాయతీ వికేంద్రీకరణకై ప్రజల డిమాండ్!

సకాలంలో గ్రామసభ లేకపోవడంపై మండిపాటు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 22:**మండలంలోని దామనపల్లి గ్రామపంచాయతీని వికేంద్రీకరించాలని కోరుతూ కట్టుపల్లి, సిగనాపల్లి, అన్నవరం, దొడ్డికొండ, భీమవరం, బొర్రా మామిడి గ్రామాల ప్రజలు పంచాయతీ కార్యదర్శి మరియు వీఆర్ఓలకు వినతిపత్రం సమర్పించారు. పంచాయతీ వికేంద్రీకరణకు నిర్ణయించిన గడువు ఆదివారంతో ముగిసినప్పటికీ, గ్రామసభను సకాలంలో నిర్వహించకపోవడంపై గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.గడువు చివరి రోజున గ్రామసభ ఎందుకు ఏర్పాటు చేయలేదని పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించగా, సమయం దాటిపోయిందని పేర్కొంటూ సోమవారం గ్రామసభను నిర్వహించారు. అయితే గడువు దాటిన తర్వాత గ్రామసభ నిర్వహించడం భావ్యం కాదని, ఇది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, పంచాయతీ వికేంద్రీకరణ జరిగితేనే తమ గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని, వికేంద్రీకరణ తప్పనిసరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఒకే పంచాయతీ పరిధిలో ఎక్కువ గ్రామాలు ఉండటంతో అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాలు సక్రమంగా అందడం లేదని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గేమ్మెలి చిలకమ్మ, కట్టుపల్లి సెగ్మెంట్ పేసా ఉపాధ్యక్షులు చెర్రెకి బాలరాజు, కార్యదర్శి మాదిరి చంటిబాబు, సిగనాపల్లి సెగ్మెంట్ పేసా ఉపాధ్యక్షులు సాగిన రాధాకృష్ణ, గౌరీ శంకర్, మాజీ ఎంపీపీ సాగిన బాలరాజు, వార్డు సభ్యులు మోహన్ రావు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ అరుకు ఇర్మియా పాల్గొన్నారు. అలాగే కూటమి నాయకులు వెంకటేశ్వర్లు, పనసల చిట్టిబాబు, జనసేన పార్టీ నాయకులు మాదల సతీష్, పొన్నలు,వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, గ్రామస్తులు చదల చిట్టిబాబు, కిల్లో కృష్ణారావు, గోవిందరావు, రాము తదితరులు హాజరయ్యారు.అలాగే పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, వీఆర్ఓ తగ్గి రామారావు, సర్వేయర్ బుజ్జిబాబు, మహిళా పోలీస్ రమణమ్మ పాల్గొన్నారు. వికేంద్రీకరణ ప్రక్రియను వెంటనే పునరుద్ధరించకపోతే ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తామని గ్రామస్తులు హెచ్చరించారు.

# సంస్కృతి, సాంప్రదాయ కళల పరిరక్షణకు సమిష్టి కృషి అవసరం

* కళా సేవాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 22 :**భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు మరియు కళలకు పూర్వ వైభవం తీసుకురావలసిన గురుతర బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని గోపాలపట్నం కళా సేవాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు అన్నారు. విశాఖపట్నం ముడసరిలోవ పార్క్‌లో గోపాలపట్నం కళా సేవాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశంలో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత పాశ్చాత్య పోకడల వైపు ఎక్కువగా ఆకర్షితులవుతూ మన దేశీయ సంస్కృతి, సాంప్రదాయాలు, కళలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి మారాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు వచ్చి భారతీయ కళల పరిరక్షణకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.
ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు చందు సుబ్బారావు మాట్లాడుతూ పదేళ్ల క్రితం గోపాలపట్నంలో కేవలం పది మంది సభ్యులతో కళా సేవాపీఠాన్ని ప్రారంభించామని, నేటికి 85 మంది సభ్యులతో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ సంస్కృతి, సాంప్రదాయాల కళలకు సేవ చేస్తున్నామని తెలిపారు. గత పదేళ్లుగా నిరంతరంగా కళా కార్యక్రమాలు నిర్వహించడం సంస్థకు గర్వకారణమని అన్నారు. అధ్యక్షులు గోరపల్లి బంగార్రాజు మాట్లాడుతూ సమాజంలో కళాకారులకు, కళా సంస్థలకు గౌరవం పెంపొందించడమే కళా సేవాపీఠం ముఖ్య లక్ష్యమని చెప్పారు.
ఉత్తమ ప్రతిభావంతులను గుర్తించి సన్మానాలు చేయడంతో పాటు, విద్యార్థి దశ నుంచే బాలబాలికల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయ కళల పట్ల ఆసక్తి పెరిగేలా ప్రోత్సహిస్తున్నామని వివరించారు.
మాజీ అధ్యక్షులు గోరకల రామదాసు మాట్లాడుతూ, ఈ సంస్థ స్వచ్ఛందంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఎలాంటి బాహ్య ఆర్థిక సహాయం తీసుకోకుండా పదేళ్లుగా సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఒక్క రూపాయి కూడా బయట వ్యక్తుల నుంచి తీసుకోకుండా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందని కొనియాడారు.
ఉపాధ్యక్షులు బండారు శ్రీనివాసరావు మాట్లాడుతూ, కళా కార్యక్రమాలతో పాటు సామాజిక చైతన్య కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం, మొక్కల పంపిణీ, నిషేధిత ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు చేపడుతున్నామని వివరించారు.
ప్రధాన కార్యదర్శి కొంత నూకరాజేశ్వరరావు మాట్లాడుతూ, గత పదేళ్లుగా కళా సేవాపీఠం ద్వారా విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ గోపాలపట్నంలో సరైన కళాభవనం లేకపోవడం ఇబ్బందిగా ఉందన్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఒక కళాభవనాన్ని నిర్మిస్తే కళాకారులకు, ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కోరారు.
ఈ సందర్భంగా ఎం.ఎన్.వి. శ్రీనివాస్, వల్లూరి జగదీష్ చంద్రశేఖర్, బల్ల రమణల భాస్కర్ పాణిగ్రహి పర్యవేక్షణలో పాటల పోటీలు, స్క్రిప్ట్ ఆధారిత నాటిక పోటీలు, పద్య, వ్యాసరచన తదితర పోటీలు నిర్వహించగా, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.
కార్యక్రమంలో కొమ్మాది వెంకట్రావు, బి. చలపతిరావు, మిద్దె అప్పారావు, ఎల్లపు రమణారావు, మల్లేశ్వర ప్రసాద్, ఎన్. మల్లికా చౌదరి, కె.వి. నాగలక్ష్మి తదితరులు వివిధ స్క్రిప్టులు ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు.
అలాగే గోరంట్ల సింహాచలం, అల్లు నారాయణరావు, పి.వి. నరసింహం, అనపర్తి అప్పారావు పద్యాల ఆలాపనతో సభికుల మన్ననలు పొందారు.
వివిధ పోటీలకు తాండ్రంగి రామారావు, ఎల్లాజీ రావు, కంపర కోటేశ్వరరావు, ఎం. అప్పలనాయుడు, చౌదరి తదితరులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.
ఈ సమావేశంలో ఏ. విశ్వేశ్వరరావు, కుప్పిశెట్టి వెంకట్, కంచిపాటి వెంకటరమణ, ఏ. సూరి చంద్ర, పులమరశెట్టి తాతబాబు, పి. శ్రీనివాసరాజు, సరగడం శ్రీనివాసరావు, కంచిపాటి నాగరాజు, కె. ప్రదీప్ కుమార్, కుప్పిశెట్టి శ్రీలక్ష్మి, గోరంట్ల శ్రీదేవి తదితరులు ప్రసంగించారు. అలాగే అండి బోయిన శ్రీనివాస్, ముదపాక శివ, మామిడి రామకృష్ణ, లాజరస్, నాయుడు, సి.హెచ్. అప్పలరాజు, ప్రసాద్ రావు, రాము, ఏ. శోభారాణి, ప్రమీలారాణి, కృష్ణవేణి, వానపల్లి విజయలక్ష్మి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మాజీ జడ్పీటీసీ చందర్‌రావును పరామర్శించిన ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 22:**గూడెం కొత్తవీధి మండలం మాజీ జడ్పీటీసీ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు మామిడి చందర్‌రావు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అల్లూరి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు శనివారం ఆయన స్వగ్రామమైన నిమ్మలపాలెం గ్రామానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా చందర్‌రావు ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం ఉపాధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి భూసారి కృష్ణారావు, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు జంపరంగి విజయ్‌కుమార్, రింతాడ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మీ, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు లమ్మసింగి రమేష్, మాజీ వైస్ సర్పంచ్ రామారావు పాల్గొన్నారు. అలాగే నాయకులు దేశెట్టి రాంబాబు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ, కంకిపాటి శ్రీరాములు, కంకిపాటి బాలరాజు, ఎస్. రామారావు, వి. సత్తిబాబు, వంతాల ఆనందరావు, చందు, మూర్తి, కంకిపాటి శివకుమార్, శ్రీధర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మా జాబ్స్ అడ్డుకోవద్దు జగన్

* విశాఖలో నిరుద్యోగ యువత నిరసన




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 22. :**విశాఖపట్నం జీవీఎంసీ ఎదురుగా గాంధీ విగ్ర హం వద్ద యువజన, విద్యార్థి సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత ఆందో ళన చేపట్టారు. వైఎస్‌ఆర్సీపీ నేతలు కోర్టుల్లో కేసులు వేయిస్తూ రాష్ట్రానికి వస్తున్న పరిశ్రమ లు, ఐటీ సంస్థలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశీయ అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులకు ముందుకు వస్తుంటే, మాజీ ముఖ్యమంత్రి జగన్ అభివృద్ధిని అడ్డుకుంటు న్నారని విమర్శించారు. గత వైఎస్‌ఆర్సీపీ పా లనలో నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదని, ఇప్పుడు వస్తున్న ఉపాధి అవకాశాలను కూడా అడ్డుకోవడం అన్యాయమని తెలిపారు.
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్ కృషితో విశాఖను ఏఐ సిటీగా అభివృద్ధి చేసి పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమయంలో పిటిషన్లు వేసి పరిశ్రమలు పోయేలా చేస్తే సహించబోమని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తల సముద్రం సూర్యం, పెద్దాడ గిరిధర్, వియప్పు యల్లాజీ పాల్గొన్నారు.

## చర్చి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, డిసెంబర్ 22:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం పెదవలస పంచాయితీ చాపరాతి పాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన "నెతన ప్రార్థన మందిరం (చర్చి)" ప్రారంభోత్సవ కార్యక్రమానికి పాడేరు ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు వసుపరి తిమోతి ఆహ్వానం మేరకు హాజరైన ఎమ్మెల్యే, మానవ జీవితానికి ఆధ్యాత్మిక చింతన అవసరమని, మంచి మార్గం కోసం భక్తి మార్గాన్ని అనుసరించాలన్నారు. ఈ సందర్భంగా దైవజనులకు, క్రైస్తవ సోదరి%–%సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం ఉపాధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి భూసారి కృష్ణారావు, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు జంపరంగి విజయ్‌కుమార్, రింతాడ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మీతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గొడుగులపుట్టులో 5 లక్షలతో సిసిరోడ్డు పనులకు శంకుస్థాపన



* గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనే ధ్యేయం.
* ఉమ్మడి విశాఖ జిల్లా చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 22.**మండల పరిధిలో గల సుజనకోట పంచాయతీ, గొడుగులపుట్టులో ఐదు లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణానికి ఉమ్మడి విశాఖ జిల్లా చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పన కు కృషి చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. అంగన్వాడి, పాఠశాలలో సందర్శించి నూతన అంగన్వాడి భవన నిర్మాణం, అసంపూర్తి ఉన్న పాఠశాల భవన నిర్మాణాన్ని కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. సుజనకోట పంచాయతీ అభివృద్ధి కోసం తాను చైర్పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుంచి కృషి చేస్తూనే ఉన్నానన్నారు. సుజనకోటలో మౌలిక సదుపాయాల కల్పన, వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కోసం 50 లక్షలపైబడి తన జడ్పీ నిధులను ఇప్పటివరకు మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. దీంతోపాటు గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి, డ్రైనేజీలు నిర్మాణానికి కృషి చేసినట్లు పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మంజూరు చేసిన పెన్షన్ ల తప్ప కొత్తగా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క పెన్షన్ కూడా మంజూరు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. కూటమి ప్రభుత్వ విధానాల పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని స్థానిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పేందుకు సంసిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుజనకోట సర్పంచ్ వెంగడ రమేష్, పెదగూడ సర్పంచ్ మండి బాబురావు, ఎంపిటిసిలు సుబ్బలక్ష్మి, గణపతి, వైసిపి మండలాధ్యక్షుడు పద్మారావు, వైసీపీ నాయకులు అరబీరు జగబంధు, మూర్తి, ఉపసర్పంచ్ బీ రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

## బాల్ వివాహ్ ముక్త్ భారత్ పై అవగాహన సదస్సు



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 22:** బాల్య వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల కాంపెయిన్ లో భాగంగా జగ్గంపేట ప్రాజెక్ట్ పరిధిలో జగ్గంపేట హైస్కూల్ లో సీడీపీఓ, మండల న్యాయ సేవాధికార సంస్థ సోమవారం హెడమాస్టర్ ఇంచార్జి మూర్తి అధ్యక్షతన బాల్య వివాహ ముక్త భారత్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ పూరి?మ మాట్లాడుతూ బాల్య వివాహ రహిత దేశంగా భారత దేశాన్ని తీర్చి దిద్దాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలను విద్యా రంగ సంస్థలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎవరైనా బాల్య వివాహాలను ప్రోత్సహించిన మరియు సహకరించిన పోక్సో చట్టం ప్రకారం కూడా చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. బాలల విద్య మరియు భద్రత కోసం ప్రతీ పౌరుడు గళాన్ని వినిపించాలని మరియు బాల్య వివాహ ఆంధ్రప్రదేశ్ సాకారానికి మద్దతు ఇవ్వాలని అన్నారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ మరియు మానవ హారం చేపట్టారు. ఈ కార్యక్రమములో డిసిపియు కౌన్సలర్ దుర్గారాణి, సూపరవైజర్ సునీత, అంగన్వాడీ టీచర్లు పారాలీగల్ అప్పలకొండ, లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు మూర్తి, చక్రవర్తి ఉపాధ్యాయులు, మహిళా పోలీసులు విజయలక్ష్మి, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో "జాతీయ గణిత దినోత్సవ వేడుకలు




**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్ ,22:**స్థానిక సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల మ్యాథ్మేటిక్స్ క్లబ్ వారు సోమవారం న గణిత శాస్త్ర పితామహుడు శ్రీ శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవ%శీ% సందరరేగా తమ కళాశాల విద్యార్థులకు వివిధ అంశాల పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లు నిర్వహించి వారిలో ప్రతిభకనపరచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారని కళాశాల చైర్మన్ డాఎఎ పరుచూరి కృషా?రావు తెలియచేశారు .
ఈ కార్యక్రమంలో శ్రీ ఎమ్.వి. హరనాధ్ బాబు (డైరెక్టర్), శ్రీ ఎమ్. సతీష్, వైస్ ప్రెసిడెంట్), డాఎఎ కె. సత్యనారాయణ (డైరెక్టర్ ఆకాడామిక్స్), డా? జి. నరేష్ (ప్రిన్సిపాల్), వివిధ విభాగాధిపతులు, ఉపాద్యాయులు మరియు క్లబ్ మెంబర్లు పాల్గొన్నారు.

## జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవం




**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 22:** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ డి.చెన్నారావు ఆధ్వర్యంలో గణిత అధ్యాపకులు ఝాన్సి దేవి గారు డాక్టర్ శ్రీనివాస రామానుజన్ 138వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జగ్గంపేట అంబేద్కర్ గురుకులం నుండి గణిత ఆధ్యాపకులు బి.సత్యనారాయణ, గౌరవ అతిధిగా డాక్టర్ వి.పాపయ్య శాస్త్రి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలతో అంజలి ఘటించారు. ప్రిన్సిపాల్ చెన్నారావు మాట్లాడుతూ విద్యార్థులు గణితాన్ని కేవలం ఒక విద్యా విషయంగా కాకుండా జీవన నైపుణ్యంగా అభివ ృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సి. హెచ్. బాలరాజు, ఐ. క్యూ.ఏ. సి కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.వి.వి. సత్యా నారాయణ, ఆధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### జనార్ధనస్వామి ఆలయానికి పోటెత్తిన యాత్రికులు.

**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 22:**నారద ప్రతిష్టిత నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత జనార్ధన స్వామి వారి ఆలయానికి వివిధ ప్రదేశాల నుంచి యాత్రికులు పోటెత్తారు. వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన జనాలతో ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడింది. తదితర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలందరికీ ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఈఓ బి.నరేంద్ర కుమార్ ప్రత్యేక ఏర్పాట్లు చేసి దర్శనాలు కల్పించారు. ఆలయ అర్చకులు స్వామివారి దర్శనానంతరం వారందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ వైశిష్ట్యాన్ని, క్షేత్ర మహిమను వారికి వివరించారు.

# విశాఖలో వైయస్సార్సీపీలో భారీ చేరికలు

**అనుమతులు ఉన్నా అడ్డంకులు సృష్టించిన కూటమి ప్రభుత్వం**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 22 :**విశాఖపట్నం జిల్లాలో వైయస్ఆర్ కాంగ్రెస్ పా ర్టీకి భారీగా చేరికలు కొనసాగుతున్న వేళ, వాటి ని అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర లకు పాల్పడుతోందని వైయస్సార్సీపీ నేతలు ఆరోపించారు. ధర్మాన ఆనంద్ గారు వందలాది మంది అనుచరులతో కలిసి, సోమవారం వైయ స్సార్సీపీలో చేరేందుకు విఎంఆర్డీఏకు రూ.71,3 00 చెల్లించి అధికారికంగా అనుమతి పొందారు.
ఈ కార్యక్రమానికి వందలాది మంది ప్రజలు, పార్టీ నాయకులు వుడా చిల్డ్రన్ థియేటర్ వద్ద కు చేరుకోగా, వైయస్సార్సీపీలో జరుగుతు న్న భారీ చేరికలను చూసి ఓర్వలేకపోయిన కూట మి నేతలు అనుమతి లేదని చెప్పిస్తూ చిల్డ్రన్ థియేటర్ సిబ్బందితో గేటుకు తాళం వేయించి నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి.
ఈ ఘటనను నిరసిస్తూ విశాఖపట్నం జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షులు కె.కె. రాజు ఆధ్వ ర్యంలో చిల్డ్రన్ థియేటర్ గేటు వద్ద తీవ్ర నిరస న చేపట్టారు. అనంతరం అదే ప్రాంగణంలో ధర్మాన ఆనంద్ గారితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పి వైయస్సార్సీపీలోకి అధికారికంగా ఆహ్వానించారు.
ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాద్, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు, శాసన మండలి సభ్యురాలు వరుదు కల్యాణి, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధి, కార్పొరేటర్లు అనిల్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీ నాయకులు విజయ చంద్ర, అల్లంపల్లి రాజ బాబు, పి.వి. నారాయణ, అంబటి శైలేష్, ముత్తసునిల్, బెవర జగదీష్, పితల వాసు, కనక ఈశ్వరరావు, శివ రెడ్డి, చోలిమ్గి నాగే శ్వరరావు, మిసిల ప్రదీప్, పోతిన హరికృష్ణ, నూక రాజు తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యా



రు.వైయస్సార్సీపీలో ప్రజల విశ్వాసం పెరుగు తుండటంతోనే ఇలాంటి అడ్డంకులు సృష్టి స్తున్నారని నేతలు విమర్శించారు. ప్రజాస్వా మ్యంలో ఇలాంటి చర్యలు తగవని, ప్రజలే తగిన సమాధానం చెబుతారని వారు స్పష్టం చేశారు.

# హక్కులు తెలుసుకుంటేనే మోసాలకు చెక్

* జాతీయ వినియోగదారుల హక్కుల వారోత్సవాల్లో జేసీ మయూర్ అశోక్ పిలుపు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 22 :**వినియోగదారులు తమ హక్కులపై పూర్తి అవ గాహన కలిగి ఉంటే మోసాలకు సమర్థంగా అడ్డుకట్ట వేయవచ్చని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ అన్నారు. జాతీయ విని యోగదారుల హక్కుల వారోత్సవాల సందర్భం గా కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రూపొం దించిన మేలుకో హక్కులు తెలుసుకో అందరి చుట్టం వినియోగదారుల రక్షణ చట్టం బ్రోచర్ ను సోమవారం కలెక్టరేట్‌లో ఆయన ఆవిష్కరించా రు.ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ, ప్రస్తు తం ఆన్‌లైన్ షాపింగ్ విస్తృతంగా పెరిగిన నే పథ్యంలో సైబర్ మోసాలు, తప్పుడు ప్రకట నల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాల న్నారు. ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు వినియోగదారుల కమిషన్లను ఆశ్రయించి సత్వర న్యాయం పొందవచ్చని సూచించారు.

వినియోగదారుల హక్కులు, బాధ్యతలు, సేవ లు, ప్రభుత్వ ఆన్‌లైన్ ఫిర్యాదు వేదికలు, తప్పు డు ప్రకటనల వల్ల కలిగే నష్టాలు, పరిష్కార మార్గాలు, ఫిర్యాదు విధానం, దరఖాస్తు నమూ నాలు వంటి అంశాలను బ్రోచర్‌లో సమగ్రంగా పొందుపరిచినట్లు తెలిపారు. దీనివల్ల వినియో గదారులకు సరైన దిశానిర్దేశం లభిస్తుందన్నారు.

తమకు అన్యాయం జరిగినప్పుడు భయపడ కుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని జేసీ విజ్ఞప్తి చేశారు. వినియోగదారుల కమిషన్ల తీర్పులు బాధితులకు భరోసా కల్పిస్తాయని, ప్రభుత్వ ఆన్‌లైన్ వేదికలను సమర్థంగా విని యోగించుకోవాలని సూచించారు. చైతన్యవం తమైన వినియోగదారులే ఆరోగ్యకరమైన సమాజానికి పునాదని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వి. భాస్కరరావు, మై భారత్ నెహ్రూ యువ కేంద్రం) డిప్యూటీ డైరెక్టర్ జి. మహేశ్వరా వు, కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ, కన్స్యూ మర్ రైట్స్ సేఫ్ గార్డింగ్ సోసైటీ అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ, జిల్లా రెవెన్యూ అధికారి కె. సత్తిబాబు, యూసీడీ పీడీ సత్యవేణి, ఎన్‌ఎస్ ఎస్ జాతీయ అవార్డు గ్రహీత రామాపాత్రుడు, లీలా ప్రసాద్ రెడ్డి, బంగారు శ్రీనివాస రవి తదితరులు పాల్గొన్నారు.

## సింహాద్రి అప్పన్నను దర్శించిన జస్టిస్ సంభాజీ శివాజీ షిండే దంపతులు

* భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, వేదమంత్రాల మధ్య ఆశీర్వచనం



**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 22 :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, సింహాచలంలో సోమవారం విశేష కార్యక్రమం జరిగింది. రాజస్థాన్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, ప్రస్తుతం మహారాష్ట్ర రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రిబ్యునల్ గౌరవనీయ చైర్‌పర్సన్‌గా సేవలందిస్తున్న జస్టిస్ సంభాజీ శివాజీ షిండే తమ ధర్మపత్నితో కలిసి సింహాద్రి అప్పన్నను దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన గౌరవ న్యాయమూర్తి దంపతులకు ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణ అధికారి కె. వెంకటేశ్వరరావు ప్రోటోకాల్ ప్రకారం ఘన స్వాగతం పలికారు. సంప్రదాయ నాదస్వర మంగళ వాయిద్యాల మధ్య గౌరవ అతిథులను ఆలయ ప్రాంగణంలోకి ఆహ్వానించి, ఆలయ మర్యాదలతో దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన కార్యక్రమంలో భాగంగా జస్టిస్ సంభాజీ శివాజీ షిండే దంపతులు ముందుగా ఆలయంలో అత్యంత పవిత్రమైన కప్పస్తంభాన్ని భక్తిశ్రద్ధలతో ఆలింగనం చేసుకుని, ప్రార్థనలు చేశారు.

అనంతరం అంతరాలయంలో శ్రీ స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సింహగిరి క్షేత్ర ప్రాముఖ్యతను, స్వామివారి మహిమను, ఈ క్షేత్రానికి ఉన్న చారిత్రక, ఆధ్యాత్మిక విశిష్టతను వివరించారు.

స్వామివారి దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు వేదమంత్రోచ్ఛారణలతో దంపతులకు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు స్వామివారి శేష వస్త్రంతో జస్టిస్ షిండే దంపతులను ఘనంగా సత్కరించి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాలపట్నం సీఐ సన్యాసి నాయుడు, పోలీస్ సిబ్బంది, ఆలయ అధికారులు పాల్గొని భద్రతా ఏర్పాట్లు మరియు దర్శన కార్యక్రమాన్ని సమర్థవంతంగా పర్యవేక్షించారు. గౌరవ న్యాయమూర్తి దంపతుల దర్శనంతో సింహాచలం ఆలయం భక్తులతో మరింత కళకళలాడింది.

## అంతర్జాతీయ గోమాంసం అక్రమ రవాణా ముఠా బట్టబయలు

189 టన్నుల ఆవు మాంసం సీజ్ ముగ్గురు ప్రధాన నిందితులు అరెస్ట్




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 22 :**విశాఖపట్నం జిల్లాలో దేశవ్యాప్తంగా విస్తరించిన భారీ గోమాంసం అక్రమ రవాణా నెట్‌వర్క్‌ను పోలీసులు ఛేదించారు. ఆనందపురం మధు రవాడ పరిధిలోని శ్రీ మిత్ర కోల్డ్ స్టోరేజ్‌పై సం యుక్తంగా దాడులు నిర్వహించిన అధికారులు, గేదె మాంసం పేరుతో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 1,89,737 కిలోల, 189 టన్నులు ఆవు మాంసాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటివరకు ముగ్గురు ప్రధాన నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అందించి న సమాచారం మేరకు, పశుసంవర్ధక శాఖ, పోలీస్ శాఖ అధికారులు కలిసి కోల్డ్ స్టోరేజ్‌లో తనిఖీలు చేపట్టారు. %వీతీ. వీ×ూా ాజవతీంముంౌాజ్. ౯ాస%. అనే సంస్థ గేదె మాంసం పేరుతో విదేశాలకు ఎగుమతి చేసేందుకు ఈ మాంసాన్ని నిల్వ చేసినట్లు గుర్తించారు. అనుమానం కలగ డంతో అధికారులు నమూనాలను హైదరాబాద్ లోని ల్యాబ్‌కు పంపగా, వాటిలో అధిక భాగం ఆవు మాంసంగా నిర్ధారణ అయ్యింది.

ఈ అక్రమ వ్యవహారంలో ఎగుమతిదారుడైన మహ్మద్ ఫర్హాన్తో పాటు సరఫరాదారులైన మన్సూర్ అలీ, రషీద్ ఖురేషిలను విదేశాల్లో అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలి పారు. ఆవులను పెద్ద ఎత్తున వధించి, ఆ మాంసాన్ని గేదె మాంసంగా చూపేందుకు నకిలీ ఇన్వాయిస్‌లు, ఈ-వే బిల్లులు, ఫోర్జరీ హెల్త్ సర్టిఫికెట్లు తయారు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. విశాఖ పోర్టు ద్వారా ఈ మాంసాన్ని విదేశాలకు తరలిస్తున్నట్లు అధికారులు గుర్తిం చారు.సీజ్ చేసిన మాంసం అక్రమమైనదిగా తేలడంతో, దానిని నిర్వీర్యం చేయాలని కోర్టు ఆదేశించింది. ఈ మేరకు జీవీఎంసీ, కాలుష్య నియంత్రణ మండలి, పశుసంవర్ధక%-%రెవెన్యూ శాఖల సమక్షంలో భారీ బందోబస్తు మధ్య 189 టన్నుల మాంసాన్ని ధ్వంసం చేసే ప్రక్రియను చేపట్టారు.

ఈ సందర్భంగా డీసీపీ%-%1 వి.ఎన్. మణికంఠ చందవోలు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా విస్తరించిన ఈ అక్రమ నెట్‌వర్క్‌లో మిగిలిన నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందా లను రంగంలోకి దించినట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఏసీపీ అప్పలరాజు, సీఐ వాసునాయుడు, ఎస్ఐ హరీష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## పదవులతో పాటు బాధ్యతలు కీలకం

* పదవి బాధ్యత' కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 22 :**జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ అధ్యక్షతన మంగళగి రిలోని సీకే కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన 'పదవి-బాధ్యత' కార్యక్రమంలో జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నా రు.జనసేన పార్టీ తరపున నామినేటెడ్ పద వులు పొందిన నేతలు, కార్యకర్తలకు బాధ్యత లు, భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేయడం లక్ష్యంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు చేసే ప్రసంగం, అందించే సూచన లు పార్టీ బలోపేతానికి, ప్రజాసేవను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఎమ్మెల్యే వంశీకృ ష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ హోదా ల్లో ఉన్న జనసేన పార్టీ నాయకులు, శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ వినతులకు వేగవంతమైన, నాణ్యమైన పరిష్కారం అవసరం



**అధికారులకు జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ స్పష్టమైన ఆదేశాలు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 22 :**ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ప్రజలు సమర్పించే వినతులను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో, సంతృప్తికరంగా పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ అధికారులను ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, నాణ్యమైన ఎండార్స్మెంట్ తో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఆయ న అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజ ల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రతి వినతికి స్పష్టమై న పరిష్కారం చూపాలని తెలిపారు. ఫిర్యాదుల పై తీసుకునే చర్యలు కాగితాలకే పరిమితం కాకుండా, సమస్యకు వాస్తవ పరిష్కారం దిశగా ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం 377 వినతులు స్వీకరించగా, అందులో రెవెన్యూ శాఖకు 106, జీవీఎంసీకి 121, పోలీస్ శాఖకు 34 వినతులు వచ్చాయి. మిగతా 116 వినతు లు వివిధ ఇతర శాఖలకు సంబంధించినవిగా నమోదు అయ్యాయి.జాయింట్ కలెక్టర్‌తో పా టు ఇన్‌చార్జి జిల్లా రెవెన్యూ అధికారి సత్తిబాబు, యూసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యవేణి,ఏసీపీ ధనుంజయ రెడ్డి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సంపంగిగొంది లంకపాకల మధ్య రహదారిపైకి చెట్ల కొమ్మలు

* వాహనాల రాకపోకలకు అంతరాయం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 22:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం సంపంగిగొంది- లంకపాకల గ్రామాల మధ్య ఉన్న అంతర్రాష్ట్ర రహదారిపై వాహనాల రాకపోకలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. ఇప్పటికే రహదారి దుస్థితిలో ఉండగా, అదనంగా రోడ్డుపైకి ఒక చెట్టు వాలి ఉండటంతో సమస్య మరింత పెరిగింది.చెట్టు కొమ్మలు రహదారికి అడ్డంగా ఉండటంతో ముఖ్యంగా భారీ వాహనాల ప్రయాణం కష్టంగా మారిందని వాహన చోధకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొంటూ, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించి వాహనాల రాకపోకలను సురక్షితంగా మార్చాలని వారు కోరుతున్నారు.

## ఘనంగా గణిత పితామహుడు రామానుజన్ జయంతి వేడుకలు



* శ్రీ రామానుజన్ చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళి.
* శారదనికేతన్ ప్రిన్సిపాల్ సిహెచ్ మత్స్యరాజు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 22.**మండల కేంద్రంలో గల శారదనికేతన్ పాఠశాలలో గణిత దినోత్సవం పురస్కరించుకుని పాఠశాల ప్రిన్సిపాల్ చెండా మత్స్యరాజు ఆధ్వర్యంలో రామనుజాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ నేషనల్ మాథెమాటిక్స్ డే నిర్వహించి ముందుగా రామానుజన్ చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపాల్ మత్స్యరాజు, ఎస్ దోన్ను, సిబ్బంది పూలమాలలతో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మత్స్యరాజు మాట్లాడుతూ.. రామానుజన్ 1887 డిసెంబర్ 22న తమిళనాడులోని ఉత్తరఅర్కట్ జిల్లాలో ఈరోడ్ లో జన్మించారు. రామానుజన్ ఊరిలో గల పాఠశాల విద్యానభ్యసించి పూర్తి చేశారు. రామానుజన్ 10వ ఏటాలోనే గణితశాస్త్రంలో అనుబంధం ఏర్పడింది.1918లో ఫిబ్రవరి 28న ఫెలో ఆఫ్ థ రాయల్ సొసైటీ గౌరవం పొందిన రెండవ భారతీయుడిగా గుర్తింపు పొందారు. అలాగే 1918 అక్టోబర్ లో ఫెలో ఆఫ్ ద ట్రినిటీ కాలేజ్ గౌరవం పొందిన మొదటి భారతీయుడుగా చరిత్ర కెక్కరు. ఈయన ప్రపంచ ప్రఖ్యాత గాంచిన గొప్ప గణిత మేధావులతో ఒక్కరు. అందుకని రామానుజన్ చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం రామానుజన్ డిసెంబర్ 22న ఆయన పుట్టిన రోజున జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకోవాలని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు రామానుజన్ గణిత శాస్త్రం పట్ల చేసిన సేవను పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మంచినీటి బోరు ప్రారంభించిన కార్పొరేటర్ బొమ్మిడి రమణ

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 22 :** జీవీఎంసీ 90వ వార్డ్‌లో ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపుతూ అభివృద్ధి బాటలో ముందుకు సాగుతున్నామని వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ తెలిపారు. సోమవారం వార్డ్ పరిధిలోని ఎన్ఎస్టిఎల్, బుచ్చిరాజుపాలెం ఫ్యామిలీ గెట్ సమీపంలోని ఎస్సీ కాలనీలో గతంలో శంకుస్థాపన చేసిన మంచినీటి బోరింగ్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కార్పొరేటర్ ప్రారంభించగా, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మంచినీటి బోరింగ్ ప్రారంభంతో ఎస్సీ కాలనీలోని ప్రజలకు దీర్ఘకాలంగా ఉన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని స్థానికులు తెలిపారు. ముఖ్యంగా వేసవికాలంలో ఎదురయ్యే నీటి కొరత సమస్యకు ఇది ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పిల్లల మాణిక్యం, ఎలమంచిలి కిషోర్, బొత్స రాజు, గుర్రం అప్పల రాజు తదితరులు పాల్గొని కార్పొరేటర్ ని అభినందించారు. అలాగే పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## క్రైస్తవ సోదరులకు అండగా కూటమి ప్రభుత్వం-పల్లా శ్రీనివాసరావు



**గాజువాక పెన్ పవర్, డిసెంబర్ 22:**పారిశ్రామిక ప్రాంతం పాతగాజువాక టిడిపి కార్యాలయం ఆవరణలో టిడిపి క్రిస్టియన్ సెల్, మరియు ఏపీకా ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ,గాజువాక శాసనసభ్యులుడు పల్లా శ్రీనివాసరావు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచంలో శాంతిని నెలకొల్పడానికి ఏసుక్రీస్తు ఈ లోకంలో జన్మించాడని అన్నారు. ఏసుక్రీస్తు దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరారు, ప్రతి ఒక్కరికి ప్రేమ పంచడమే ఏసుక్రీస్తు యొక్క ప్రధాన సందేశము అని అన్నారు .కూటమి ప్రభుత్వం క్రైస్తవ సోదరులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాదని హామీ ఇచ్చారు. క్రైస్తవుల ఆస్తులను అన్యక్రాంతం కాకుండా పరిరక్షించే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కార్యక్రమములో కార్పొరేటర్లు బొండా జగన్, రౌతు శ్రీనివాసరావు, క్రైస్తవ ప్రతినిధులు బిల్లీగ్రామ్, లక్ష్మీనారాయణ, గాజువాక సీఐ పార్థసారథి , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పుచ్చ విజయకుమార్, గాజువాక తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పెంటయ్య, చెరుకూరి నాగేశ్వరరావు,సింగూరి అనంత్, నిర్మల కుమారి, అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## జడుమూరు గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, డిసెంబర్ 22:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం సంకాడ పంచాయతీ జడుమూరు గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పొత్తురు కొండలరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు తదితర కూటమి నేతల సమక్షంలో సర్పంచ్ నాగులమ్మ కొబ్బరికాయ కొట్టి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని సూచించారు. అలాగే పంచాయతీ పరిధిలో చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో కూటమి నాయకులను భాగస్వామ్యం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ, మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి, జనసేన పార్టీ పంచాయతీ అధ్యక్షులు ఊలం ఈశ్వర్‌తో పాటు కూటమి నేతలు గంగాధర్, మామిడి చంటిబాబు, సద్ద బుజ్జి పడాల్, మామిడి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం పర్యావరణ దినోత్సవాల క్యాలెండర్

* ఎస్ శంకర్ నాయక్, జోయింట్ చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, ఎపి కాలుష్య నియంత్రణ మండలి.



**విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 22:**ప్రతి విద్యార్థి పర్యావరణ హితంగా జీవించేందుకు ఉపకరించే విధంగా పర్యావరణ దినోత్సవ క్యాలెండర్ రూపొందించింది గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో అని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి జోయింట్ చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎస్ శంకర్ నాయక్ అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం సాయంత్రం మాధవధారలోని ఎపి కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో ఎన్విరాన్మెంటల్ క్యాలండర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన 25 సంవత్సరాలుగా పర్యావరణ దినోత్సవాలు క్యాలెండర్ ముద్రించడం ఆనందదాయకం అన్నారు. ప్రతి విద్యా సంస్థలో ఈ క్యాలెండర్ వినియోగించి పర్యావరణ దినోత్సవాలు నిర్వహించాలన్నారు. గ్రీన్ క్లైమేట్ టీం ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ రిసోర్స్ సెంటర్ ద్వారా అన్ని విద్యాసంస్థలకు అవసరమైన పర్యావరణ సమాచారం కూడా అందజేస్తుందన్నారు. ఐక్యరాజ్యసమితి, భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అన్ని పర్యావరణ దినోత్సవాలు ఈ క్యాలెండర్ లో ఉండటం వల్ల విద్యా సంస్థలకు చాలా బాగా ఉపకరిస్తుంది అని పేర్కొన్నారు. ఉచితంగా అందజేస్తున్న ఈ క్యాలెండర్ను చాలా విలువైనదిగా గుర్తించి ప్రతి ఒక్కరు పర్యావరణ దినోత్సవాలు నిర్వహించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎస్ ఇ ఎస్ వీరేంద్ర, ఎస్ ఇ ఎం.రామారావునాయుడు విశాఖపట్నం రీజినల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పి వి ముకుంద రామారావు, ఇంజనీర్ డాక్టర్ శ్రీనివాస్ , గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జే వి రత్నం, యాక్షన్ ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్ట్స్ ఎన్జిఓ హెచ్ఆర్డి ఐ కృష్ణకుమారి తదితరులు పాల్గొని మాట్లాడారు

## విజ్ఞాన భారతి పాఠశాల లో ఘనంగా నేషనల్ మాథమాటిక్స్ డే



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 22:-**చింతపల్లి గ్రామంలో విజ్ఞాన భారతి పాఠశాలలో నేషనల్ మాథమాటిక్స్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో చింతపల్లి మండల కేంద్రములోగల వివిధ పాఠశాలల నుండి పాల్గొనటం జరిగింది. విద్యార్థిని, విద్యార్థుల కు క్విజ్ , ఉపన్యాసాల పోటీలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఎంతో ఉత్సవంగా పాల్గొనటం జరిగింది. పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమం లో భారతీయ విద్యా కేంద్రము సహ్ శైక్షినిక్ ప్రముఖ్ డి. రాజశేఖర్ హాజరయ్యారు విద్యార్థిని, విద్యార్థుల జీవితంలో గణితం అనేది ఎంతోఉపయోగపడుతుంది అని అన్నింటి లోను గణితం దాగివుంటుందని , శ్రీనివాసరామనుజన్ లాగా జీవితంలో పైస్థాయి కి చేరాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ జి మోహన్ రావు, పాఠశాల ప్రదనాచార్యులు పి. వెంకటేశ్ ,సిబ్బంది మరియు వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థిని ,విద్యార్థులు ,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు .

## జోన్ 8 ప్రజా ఫిర్యాదుల వేదికలో 8 ఫిర్యాదులు స్వీకరణ

సత్వర పరిష్కారానికి అధికారులకు జెడ్‌సి శంకర్రావు ఆదేశాలు



**వేపగుంట, పెన్ పవర్, డిసెంబర్ 22 :** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) పరిధిలోని జోన్ 8 వేపగుంట జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్)లో ఈరోజు మొత్తం 8 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. స్థానిక ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా, వేదికను పర్యవేక్షించిన జోనల్ కమిషనర్ శంకర్రావు సంబంధిత శాఖల అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

శాఖవారీగా వచ్చిన ఫిర్యాదులు..టౌన్ ప్లానింగ్ విభాగం 2, ఈఈ ఎలక్ట్రికల్ 4, రెవెన్యూ విభాగం 1, యూజీడి 1, ప్రజలు ప్రధానంగా అనధికార నిర్మాణాలు, ఎలక్ట్రికల్ సమస్యలు, పన్నుల వివాదాలు వంటి అంశాలను ప్రస్తావించినట్టు అధికారులు వెల్లడించారు.

నిర్ణీత గడువులో పరిష్కారం – జోన్ కమిషనర్ ఆదేశాలు..

ఫిర్యాదుల స్వీకరణ అనంతరం మాట్లాడుతూ జోనల్ కమిషనర్ శంకర్రావు, ప్రతి ఫిర్యాదును నిర్ణీత సమయంలో పరిష్కరించి, నివేదికను సమర్పించాలి. ప్రజలకు ఇబ్బందులు రాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తోంది. వేదికలో పాల్గొన్న సంబంధిత విభాగాల అధికారులు ప్రజలకు స్పందిస్తూ, ఫిర్యాదులను ప్రాధాన్యతగా తీసుకుని, త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు అనుగుణంగా ప్రతి ఫిర్యాదుపై ఫీల్డ్ విజిట్లు నిర్వహించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఏడు వారాల వెంకన్న దర్శనానికి భక్తుల పోటెత్తింపు



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 22:** కోనసీమ తిరుమల గా ప్రసిద్ధి చెందిన ఏడువారాల వెంకటేశ్వర స్వామివారి దర్శనానికి తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. సోమవారం ఆలయ సన్నిధిలో మేలుకొలుపు సేవ, ఐశ్వర్య లక్ష్మి హోమం, అలంకరణ ఉత్సవం, సుప్రభాత సేవలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారి మొక్కులు తీర్చుకుని దర్శనం చేసుకున్నారు.

దర్శనానంతరం ఆలయ సన్నిధిలో ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు. ఆలయంలో జరుగుతున్న అన్నప్రసాద కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా, సబ్బవరం మండలం, ఆరిపాక గ్రామానికి చెందిన రావడ రవికుమార్ – అనురాధ దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి రూ.53,786 విరాళంగా సమర్పించారు.

ఈ సందర్భేగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణలతో దంపతులను ఆశీర్వదించగా, ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటాన్ని వారికి బహూకరించారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో వెలుగొందింది.

## రోడ్లు, డ్రైనేజీలపై అక్రమ వ్యాపారాలు చేస్తే చర్యలు తప్పవు

* ఇంచార్జ్ కమిషనర్ ఎం.వి.వి. సత్యనారాయణ



**కాకినాడ పెన్ పవర్, డిసెంబర్ 22:**రహదారులు,డ్రైనేజీలను ఆక్రమించి అక్రమంగా వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాకినాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎం.వి.వి. సత్యనారాయణ హెచ్చరించారు.సోమవారం ఉదయం కాకినాడ నగరంలోని సినిమా రోడ్లలో మంత్రి ప్రగడ వారి సత్రం వద్ద డ్రైనేజీపై అక్రమంగా వ్యాపారాలు నిర్వహిస్తున్న ప్రాంతాలను ఆయన స్వయంగా పరిశీలించారు. డ్రైనేజీలను ఆక్రమించి వ్యాపారాలు చేయడం సరికాదని, కేటాయించిన షాపుల్లోనే వ్యాపారాలు నిర్వహించాలని వ్యాపారస్తులకు సూచించారు. ఈ సందర్భేగా అక్కడ ఉన్న అక్రమాలను వెంటనే తొలగింపజేశారు.అలాగే డ్రైనేజీలపై ఉన్న అన్ని ఆక్రమణలను తొలగించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం సంత చెరువు ప్రాంతం,పండ్ల మార్కెట్ పరిసరాల్లో రోడ్డుపై ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని కూడా ఆయన హెచ్చరించారు. రోడ్డుమార్జిన్‌ను ఆక్రమించుకుని వ్యాపారం చేయడం సరికాదని, మార్జిన్‌కు బయటే వ్యాపారాలు నిర్వహించాలని స్పష్టంగా సూచించారు.ఈ సందర్భేగా సంత చెరువు వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను కూడా ఇంచార్జ్ కమిషనర్ సందర్శించారు. అక్రమ వ్యాపారాలు జరుగుతున్న ప్రాంతాల్లో వెంటనే వాటిని తొలగించాలని సంబంధిత వ్యాపార స్తులకు, అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కమిషనర్ వెంట అదనపు కమిషనర్ కే.టి. సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డా.ప ృథ్వి చరణ్,ఈఈ ఆదినారాయణ, శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

## స్మార్ట్ సిటీ కార్యాలయంలో నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ చైర్మన్ ఛాంబర్ ప్రారంభం



**కాకినాడ, పెన్ పవర్ డిసెంబర్ 22:** నియోజకవర్గ అభివ ృద్ధిని సమగ్రంగా ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ఏర్పాటు చేసిన నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్‌కు సంబంధించి కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలో చైర్మన్ ఛాంబర్‌ను ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భేగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ,నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను సమర్థవంతంగా గుర్తించి వేగవంతమైన పరిష్కారా నికి విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అభివ ృద్ధి పనులను ప్రణాళికా బద్ధంగా అమలు చేయడమే లక్ష్యంగా యూనిట్ పనిచేస్తుందని స్పష్టం చేశారు.ఈ యూనిట్‌కు ప్రత్యేక అధికారిగా అదనపు కమిషనర్ కే.టి.సుధాకర్ వ్యవహరిస్తున్నారని,సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దివ్య క ృషి టీమ్ సభ్యులుగా వడ్డి సూర్యకుమారి, బండారు జ్యోతి సుష్మ, పాలికా దేవిక,నంబారు సాయి పూజ,మహమ్మద్ షబీనా ఉండగా,యంగ్ ప్రొఫెషనల్‌గా మేచినేని దివ్య రాణి వ్యవహరిస్తు న్నారని పేర్కొన్నారు.నూతనంగా ప్రారంభమైన చైర్మన్ ఛాంబర్ ద్వారా నియోజకవర్గానికి సంబంధించిన అభివ ృద్ధి ప్రణాళికలు,ప్రజా ఫిర్యాదులు, యాక్షన్ ప్లాన్ అమలును మరింత సమర్థవంతంగాపర్యవేక్షించనున్నట్లు ఎమ్మెల్యే వనమాడి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారా యణ, అదనపు కమిషనర్ కే.టి. సుధాకర్, ఎస్.ఈ. పి. వెంకట్రావు, డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాస్, హెల్త్ ఆఫీసర్ డా. ప ృథ్వి చరణ్, డీసీపీ క ృషా?రావు, టీపీఆర్ఓ శైలజ తదితరులు పాల్గొన్నారు.

## తూరంగి గ్రామాన్ని పొల్యూషన్ నుంచి రక్షించాలి: పితాని వెంకట రాము

**కాకినాడ రూరల్, డిసెంబర్ 22:**కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలోని తురంగేశ్వర నగర్ ప్రాంతంలో ఇండ్ల మధ్యన అనధికారికంగా యాసిడ్ ట్యాంకర్ల ద్వారా ప్లాస్టిక్ డబ్బాలలోకి ఫిల్లింగ్ జరుగుతున్నదని జనసేన నాయకులు, మాజీ ఎంపీటీసీ పితాని వెంకట రాము ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయమై ఆయన కలెక్టర్ గ్రీవెన్స్‌కు ఫిర్యాదు చేయగా, జిల్లా పంచాయతీ అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.అలాగే యానం రోడ్డులో ఉన్న రైస్ మిల్లు నుంచి ధాన్యం దూగర రోడ్డుపై చిందుతూ ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని మరో ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ ఫిర్యాదుపై స్పందించిన సంబంధిత పొల్యూషన్ నియంత్రణ అధికారులు ప్రజలకు, వాహన దారులకు ఇబ్బందులు కలగకుండా సదరు మిల్లుపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## హనుమంతరావు కుటుంబానికి అండగా జనసేన ఉండగా - సువరరాజు



**గోపాలపురం/నల్లజర్ల, పెన్ పవర్, డిసెంబర్ 22.**జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను ఆదర్శంగా తీసుకుని జనసైనికులు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డి గర్ల సువర? రాజు అన్నారు. నల్లజర్ల మండలం దూబచర్ల గ్రామానికి చెందిన బాలిన హనుమంతరావు ఇటీవల మ ృతి చెందారు. ఆయన గత 30 ఏళ్లుగా గ్రామపంచాయతీలో ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్నారు. ఆయన అకాలమ ృతితో కుటుంబం ఇబ్బందులకు గురైంది. విషయం తెలుసుకున్న జన సైనికులు మ ృతిని ఇంటికి వెళ్లి కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. తాము సేకరించిన పదివేల రూపాయలు నగదును ఇంచార్జ్ సువర?రాజు చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భేగా సువర? రాజు మాట్లాడుతూ జనసేన పేదలకు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. తమ పార్టీ సిద్ధాంతం సాటివారికి సహాయం చేయడమే అన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ జన సైనికులు తమ మానవత్వాన్ని చాటుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు శివకాల సురేష్, నల్లజర్ల సొసైటీ డైరెక్టర్ గుడిసె శివక ృష?, ఐటి కోఆర్డినేటర్ ఉన్నమట్ల సత్య కిరణ్, నల్లజర్ల మండల ప్రధాన కార్యదర్శి కటారి సాయి తేజ, పూరెల్ల సత్యనారాయణ, గుండా బత్తుల వరుణ్, మైనం రాంప్రసాద్, రేలంగి సతీష్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భేగా బాధిత కుటుంబీకులు జనసేన నాయకులకు క ృతజ్ఞతలు తెలిపారు.

## అరుగోలను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల జూనియర్ కాలేజీకు షెడ్ నిర్మించిన అరుగోలను నూకల బుల్లియ్య ఎన్ వి ఆర్ కేర్ హాస్పిటల్.

* షెడ్ దాత నూకల బుల్లియ్య ను
* ఘనంగా సన్మానించిన ప్రిన్సిపాల్ స్టాఫ్ విద్యార్థులు .

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 22.**అరుగోలను లో డాక్టర్ .బి.ఆర్. అంబేద్కర్ గురుకుల జూనియర్ కాలేజీకు ఆర్ ఒ ప్లాంట్ షెడ్ నిర్మించిన అరుగోలను నూకల బుల్లియ్య ఎన్ వి ఆర్ కేర్ హాస్పిటల్ సౌజన్యం తో సుమారుగా 50 వేల రూపాయలు విలువ గా షెడ్ ను నిర్మించారు. జూనియర్ కాలేజీ లో ఆర్ ఓ ప్లాంట్ కు ఎండ, వాన కు ఇబ్బంది పడుతున్నారనీ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎమ్. దుర్గారావు నూకల బుల్లియ్య ని కోరగా తాగునీరు కు ఏ ఇబ్బందులు కలుగకుండా వెంటనే స్పందించి నూతన షెడ్ ను నిర్మాణం చేసి సోమవారం జూనియర్ కాలేజీ కి అప్పచెప్పారు. షెడ్ నిర్మాత దాత నూకల బుల్లియ్య ఎన్ వి ఆర్ ఎమర్జెన్సీ కేర్ హాస్పిటల్ అధినేత నూకల బుల్లియ్య ని ప్రిన్సిపాల్ ఎమ్.దుర్గారావు, ఎం.వెంకటేశ్వర్లు, స్టాఫ్ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

## ప్రభుత్వ డిగ్రీకాలేజ్ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం.

భారతీయ గణిత శాస్త్రవేత్త రామానుజన్ విద్యార్థులకు ఆదర్శం కావాలి: ప్రిన్సిపాల్ సునీత.

**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 22:** ప్రతి విద్యార్థికి భారతీయ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ ఆదర్శం కావాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి సునీత అన్నారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భేగా కళాశాల ప్రాంగణంలో సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్ర విభాగ ఇన్చార్జ్ కె. సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన

కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సునీత శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భేగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 1887 సంవత్సరంలో జన్మించిన గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భేగా ప్రతి సంవత్సరం జాతీయ గణిత దినోత్సవంగా అన్నారు. శ్రీనివాస రామానుజన్ ఒక గొప్ప భారతీయ గణిత మేధావని, వీరు సంఖ్యా సిద్ధాంతం, అనంత శ్రేణులు, గణిత విశ్లేషణ వంటి రంగాలలో అదుతేమైన క ృషి చేశారన్నారు. ప్రపంచవ్యాప్తంగా గణిత శాస్త్రవేత్తలను అబ్బురు పరిచే విధంగా గణిత శాస్త్రంలో అనేక క్రొత్త ఆవిష్కరణలు చేశారన్నారు. ఆయన 1920 సంవత్సరంలో 32 ఏళ్ల ప్రాయంలోనే మరణించడం దురద ృష్టకరమన్నారు. 1729 వంటి ప్రధాన సంఖ్యల ద్వారా చిరస్మరణీయులయ్యారు కొనియాడరు. విద్యార్డులకు ఆన్లైన్ ద్వారా క్విజ్ నిర్వహించి గెలుపొందిన విద్యార్డులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె. వేంకటేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ, అధ్యాపకులు వి. రామ రావు ఎస్‌కె మదీనా, డా. వరప్రసాద్, వీరభద్రం రావు, శ్రీ లక్ష్మి,డా. కె బంగార్రాజు,మేరి రొసిలిన పుష్పా, సతీశ్,రాజేశ్, విద్యార్డినీ విద్యార్డులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ లో అన్నదానం

**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 22:** స్థానిక ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగున్నర సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈ వారం దాత కాట్రావులపల్లి గ్రామానికి చెందిన సుంకర రమాదేవి జ్ఞాపకార్థం వారి భర్త మాజీ సర్పంచ్ సీతారామయ్య ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, హైదరాబాద్ నుండి సూర్య ఉపాసకులు విక్రమాదిత్య హాజరై పేదలకు అన్నదానం చేశారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ఎన్టీఆర్ ఫోటో ఎగ్జిబిషన్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తో కలిసి విక్రమాదిత్య తిలకించారు. ఈ సందర్భంగా విక్రమాదిత్య మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలుగా ఒక మహత్తర కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను ఈ సందర్భంగా అభినందిస్తున్నానన్నారు. ఎన్టీఆర్ పేదవారి ఆకలితో ఉండకూడదని కోరుకునే వారు అని వారి ఆకాంక్షను ఇక్కడ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, వారి అనుచర గణం, పాలచర్ల నాగేంద్ర చౌదరి వీరందరూ కలిసి ఉచిత భోజనం ప్రతి సోమవారం 500 మందికి ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తున్న వీరందరినీ అభినందించవలసిన విషయం అని అన్నం పరబ్రహ్మ స్వరూపం అది ఆకలితో ఉన్న అందరికీ అందించాలి అనే కార్యక్రమం తీసుకున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఒక గొప్ప వ్యక్తిత్వం గల



వ్యక్తిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, సుంకవిల్లి రాజు, బోండా రాజేష్, ఎండి కాజా, సాంబతుల చంద్రశేఖర్, నాగిరెడ్డి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో "జాతీయ గణిత దినోత్సవ వేడుకలు




**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్ ,22:**స్థానిక సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల మ్యాథ్మేటిక్స్ క్లబ్ వారు
సోమవారం న గణిత శాస్త్ర పితామహుడు శ్రీ శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవ%శీ% సందర్భంగా తమ కళాశాల విద్యార్థులకు వివిధ అంశాల పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లు నిర్వహించి వారిలో ప్రతిభకనపరచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారని కళాశాల చైర్మన్ డా॥ పరుచూరి కృషా?రావు తెలియచేశారు .
ఈ కార్యక్రమంలో శ్రీ ఎమ్.వి. హరనాథ్ బాబు (డైరెక్టర్), శ్రీ ఎమ్. సతీష్, వైస్ ప్రెసిడెంట్), డా॥ కె. సత్యనారాయణ (డైరెక్టర్ ఆకాడామిక్స్), డా? జి. నరేష్ (ప్రిన్సిపాల్), వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు మరియు క్లబ్ మెంబర్లు పాల్గొన్నారు.

## జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవం



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 22:** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ డి.చెన్నారావు ఆధ్వర్యంలో గణిత అధ్యాపకులు ఝాన్సి దేవి గారు డాక్టర్ శ్రీనివాస రామానుజన్ 138వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట అంబేద్కర్ గురుకులం నుండి గణిత ఆధ్యాపకులు బి.సత్యనారాయణ, గౌరవ అతిథిగా డాక్టర్ వి.పాపయ్య శాస్త్రి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలతో అంజలి ఘటించారు. ప్రిన్సిపాల్ చెన్నారావు మాట్లాడుతూ విద్యార్థులు గణితాన్ని కేవలం ఒక విద్యా విషయంగా కాకుండా జీవన నైపుణ్యంగా అభివ ృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సి. హెచ్. బాలరాజు, ఐ. క్యూ.ఏ. సి కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.వి.వి. సత్యా నారాయణ, ఆధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనార్ధనస్వామి ఆలయానికి పోటెత్తిన యాత్రికులు.




**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 22:**నారద ప్రతిష్టిత నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత జనార్ధన స్వామి వారి ఆలయానికి వివిధ ప్రదేశాల నుంచి యాత్రికులు పోటెత్తారు. వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన జనాలతో ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడింది. తదితర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలందరికీ ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఈఓ బి.నరేంద్ర కుమార్ ప్రత్యేక ఏర్పాట్లు చేసి దర్శనాలు కల్పించారు. ఆలయ అర్చకులు స్వామివారి దర్శనానంతరం వారందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ వైశిష్ట్యాన్ని, క్షేత్ర మహిమను వారికి వివరించారు.

# పేదలకు భరోసాగా సీఎం సహాయనిధి

- రావులపాలెంలో రూ.37.73 లక్షల చెక్కుల పంపిణీ
- యువ నాయకుడు బండారు సంజీవ్



**రావులపాలెం పెన్ పవర్ డిసెంబర్ 22:**అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులకు సతమతమవుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి పెద్ద దిక్కుగా మారిందని యువనాయకులు బండారు సంజీవ్ అన్నారు. రావులపాలెం క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి కూడా హాజరయ్యారు.
ఈ సందర్భంగా 30 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.37,73,948ల విలువైన సహాయ చెక్కులను పంపిణీ చేశారు. ఆత్రేయపురం, రావులపాలెం, కొత్తపేట, ఆలమూరు మండలాలకు చెందిన పేదలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఈ సహాయం అందింది. వైద్య ఖర్చుల భారం తలకిందులు కాకుండా ప్రభుత్వం బాధ్యతగా ఆర్థిక సాయం అందిస్తోందని నేతలు తెలిపారు.
ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్న బండారు సంజీవ్, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు తక్షణ సహాయం అందుతుందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ కోసం అర్హులైన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే కార్యాలయాన్ని సంప్రదిస్తే అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# బాల్ వివాహ్ ముక్త్ భారత్ పై అవగాహన సదస్సు



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 22:** బాల్య వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల కాంపెయిన్ లో భాగంగా జగ్గంపేట ప్రాజెక్ట్ పరిధిలో జగ్గంపేట హైస్కూల్ లో సీడీపీఓ, మండల న్యాయ సేవాధికార సంస్థ సోమవారం హెడమాస్టర్ ఇంచార్జి మూర్తి అధ్యక్షతన బాల్య వివాహ ముక్త భారత్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ పూరి?మ మాట్లాడుతూ బాల్య వివాహ్ రహిత దేశంగా భారత దేశాన్ని తీర్చి దిద్దాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలను విద్యా రంగ సంస్థలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎవరైనా బాల్య వివాహాలను ప్రోత్సహించిన మరియు సహకరించిన పోక్సో చట్టం ప్రకారం కూడా చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. బాలల విద్య మరియు భద్రత కోసం ప్రతీ పౌరుడు గళాన్ని వినిపించాలని మరియు బాల్య వివాహ ఆంధ్రప్రదేశ్ సాకారానికి మద్దతు ఇవ్వాలని అన్నారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ మరియు మానవ హారం చేపట్టారు. ఈ కార్యక్రమములో డిసిపియు కౌన్సలర్ దుర్గారాణి, సూపరవైజర్ సునీత, అంగన్వాడీ టీచర్లు పారాలీగల్ అప్పలకొండ, లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు మూర్తి, చక్రవర్తి ఉపాధ్యాయులు, మహిళా పోలీసులు విజయలక్ష్మి, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసీపీలో చేరలేదనే తనపై వ్యక్తిగత ఆరోపణలు

- మాజీ ఎంపీ భరత్ విమర్శలకు కొయ్యల రమణ కౌంటర్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 22:** తనపై కార్పొరేటర్‌గా పోటీ చేసి గెలిచే సత్తా మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్‌కు ఉందా అని శ్రీ ఉమా కోటిలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్, మాజీ కార్పొరేటర్ కొయ్యల రమణ సవాల్ విసిరారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీలో చేరలేదనే దుగ్ధ తో తనను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకొని భరత్ అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. స్థానిక క్వారీ సెంటర్ బీఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను పేకాట క్లబ్బులు నిర్వహించి ఉంటే అతను ఎంపీగా ఉన్న ఐదేళ్లలో తనపై ఎందుకు కేసులు పెట్టలేదని ప్రశ్నించారు. పేకాట, కోడి పందాలు ఆడిస్తున్నట్టు అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. మాజీ ఎంపీ భరత్ రామ్ తనను వైసిపిలోకి రావాలని ఆహ్వానించడం, రెండు సార్లు మిథున్ రెడ్డి దగ్గరకు తీసుకెళ్ల తీసుకువెళ్లారని, అయితే తాను ఆ పార్టీలో చేరలేదన్నారు. తనపై ఎక్కడ పోలీస్ కేసులు లేవని, వైసిపిలో చేర లేదని తనను చాలా ఇబ్బందులకు గురి చేశారని గుర్తు చేశారు. కానీ ఎన్ని ఇబ్బందు లొచ్చినా ఆదిరెడ్డి కుటుంబంతోనే ఉంటానని చెప్పానని దాంతో కక్షగట్టి తనపై ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. మంత్రి లోకేష్ పర్యటన ముందు తనను లక్ష్యంగా చేసుకొని ప్రజల్లో కించపరచడం వెనక కుట్ర ఉందన్నారు. మంత్రి లోకేష్ పర్యటనలో క్వారీ ఏరియాకు చెందిన 5 వార్డుల నుంచి మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో రావడం ఓర్వ లేక పోతున్నారని విమర్శించారు. నగరంలో గత ఐదేళ్లు భరత్ చేసిన అభివ ృద్ధి ఏమిటని, చేసిన పనులన్నీ నాణ్యత లేకుండా కమిషన్ కోసం కక్కుర్తి పడి చేసినవేనని విమర్శించారు. క్వారీ ఏరియాలో ఒక్క రూపాయి పని జరగలేదని, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు వచ్చాక రూ.10 కోట్ల నిధులతో అభివ ృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. వ్యక్తిగతంగా విమర్శించాలంటే తాను కూడా చాలా విషయాలు భరత్ కోసం ప్రస్తావించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ప్రతిసారి భరత్ మాట్లాడితే ఈవీఎం ఎమ్మెల్యే అంటున్నారని, మరి 2024 లో జగన్ తో సహా ఆ పార్టీ 11 మంది ఎమ్మెల్యేలు ఎలా గెలిచారని, 2019 ఎన్నికల్లో వైకాపాకు 151 సీట్లు వచ్చాయంటే ఈవీఎం ల వలనే గెలిచారు కదా అని కొయ్యల రమణ ప్రశ్నించారు. తమ 45వ డివిజన్‌లో ఇద్దరం పోటీచేద్దామని, ఎవరు గెలుస్తారో చూద్దామని ఆయన సవాల్ చేశారు. ఆర్యాపురం బ్యాంకు డైరెక్టర్ తురకల నిర్మల మాట్లాడుతూ, అభివ ృద్ధి పేరుతో భరత్ చేసినదేమిటో నగర ప్రజల అందరికీ తెల్సిందేనని అన్నారు. కూటమి హయాంలో చేస్తున్న అభివ ృద్ధిని చూడలేక ఎమ్మెల్యే వాసు మీద, ఆయన అనుచరులమీద తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. క్వారీ ఏరియా వాళ్లకు ఆవలో ఇచ్చిన పట్టాలు ఎందుకు పనికిరావని, కొత్తగా ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు పెట్టుకోవడానికి వీలులేకుండా మహిళలు ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. బేసరి చిన్ని మాట్లాడుతూ వ్యక్తిగత జీవితాల్లోకి వెళ్లి విమర్శలు చేస్తే, తాము కూడా వ్యక్తిగతాలు చెప్పగలమని అన్నారు. విమర్శించే ముందు వైసీపీ వాళ్లు వారు తప్పులేమిటో ముందుగా తెలుసుకో వాలన్నారు. ఈ మీడియా సమావేశంలో స్థానిక టీడీపీ నాయకులు కేబుల్ మురళి, సందక లక్ష్మణరావు, కానేటి ప్రభుదాస్, బూరా కల్పన, పలివెల నవీన్ బాబు, బంగారు తాతారావు, ప్రభాకర్, ఏసురత్నం, పెద్దిబాబు, దేవాన రాజా, టైలర్ రాజు, బాలు, విజ్జన సుధాకర్, పల్లా ప్రకాష్, ఫొటో ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## పరీక్షలు ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యం వెలికి తీయవచ్చు

- టీడీపీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్




**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 22:** పరీక్షలు ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీయవచ్చని టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అన్నారు. ఈ నెల 14న జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థలలో నిర్వహించిన ట్రై ఇట్ పరీక్షలలో విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ హాజరై విజేతలకు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణాన్ని ట్రై ఇట్ ప్రతిభ పరీక్ష ద్వారా వెలికి తీయడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయుల క ృషి వల్ల విద్యార్థులు ఉన్నత స్థాయి కి చేరుకోగలరని తెలిపారు. శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల చైర్మన్ బండారు నాగబాబు మాట్లాడుతూ 7 మండలాల నుండి 30 ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో 3వ తరగతి నుండి 10 తరగతి వరకు 1200 విద్యార్థులు ట్రై ఇట్ పరీక్ష రాశారన్నారు.10 వ తరగతి నుండి కాండ్రేగుల హైస్కూల్ విద్యార్థి ద్వారపూడి సన్యాసి రాజు కి ప్రథమ బహుమతి రూ.10 వేలు, ద్వితీయ బహుమతి యర్రవరం శ్రీ సూర్య హైస్కూల్ విద్యార్థిని రామిశెట్టి జాహ్నవి దుర్గా సీతా దేవి రూ.5 వేలు, సబ్ జూనియర్స్ ప్రథమ బహుమతి పెద్దాపురం నవోదయ విద్యార్థి ఉప్పల సత్య అభిరామ్ రూ.5 వేలు, జగ్గంపేట శ్రీ చైతన్య విద్యార్థి దిమ్మల నిక్కి సాత్విక్ ద్వితీయ బహుమతి రూ.3 వేలు, సబ్ జూనియర్స్ ప్రథమ బహుమతి జగ్గంపేట భాష్యం స్కూల్ విద్యార్థి బియ్యంపల్లి నిహాస్ కుమార్ రూ.5 వేలు, ద్వితీయ బహుమతి శ్రీ చైతన్య విద్యార్థి ధారా మాధురి రూ.3 వేలు విజేతలుగా నిలిచారని నాగబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట టీడీపీ మండల అధ్యక్షులు జీను మణిబాబు, డైరెక్టర్ తుమ్మల శ్వేత, నాయకులు లలితబాబు, జగన్, వాసు, సత్యనారాయణ, కాలేజ్ ప్రిన్సిపాల్ కె.అభి, స్కూల్ ప్రిన్సిపాల్ అడపా సాయి దీప్తి, అరుణ దేవి, ఇంచార్జి కొల్లా శ్రీనివాస్, పులిగ పవన్, మహేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరీక్షలు ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యం వెలికి తీయవచ్చు

- టీడీపీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్




**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 22:** పరీక్షలు ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీయవచ్చని టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అన్నారు. ఈ నెల 14న జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థలలో నిర్వహించిన ట్రై ఇట్ పరీక్షలలో విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ హాజరై విజేతలకు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణాన్ని ట్రై ఇట్ ప్రతిభ పరీక్ష ద్వారా వెలికి తీయడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయుల క ృషి వల్ల విద్యార్థులు ఉన్నత స్థాయి కి చేరుకోగలరని తెలిపారు. శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల చైర్మన్ బండారు నాగబాబు మాట్లాడుతూ 7 మండలాల నుండి 30 ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో 3వ తరగతి నుండి 10 తరగతి వరకు 1200 విద్యార్థులు ట్రై ఇట్ పరీక్ష రాశారన్నారు.10 వ తరగతి నుండి కాండ్రేగుల హైస్కూల్ విద్యార్థి ద్వారపూడి సన్యాసి రాజు కి ప్రథమ బహుమతి రూ.10 వేలు, ద్వితీయ బహుమతి యర్రవరం శ్రీ సూర్య హైస్కూల్ విద్యార్థిని రామిశెట్టి జాహ్నవి దుర్గా సీతా దేవి రూ.5 వేలు, సబ్ జూనియర్స్ ప్రథమ బహుమతి పెద్దాపురం నవోదయ విద్యార్థి ఉప్పల సత్య అభిరామ్ రూ.5 వేలు, జగ్గంపేట శ్రీ చైతన్య విద్యార్థి దిమ్మల నిక్కి సాత్విక్ ద్వితీయ బహుమతి రూ.3 వేలు, సబ్ జూనియర్స్ ప్రథమ బహుమతి జగ్గంపేట భాష్యం స్కూల్ విద్యార్థి బియ్యంపల్లి నిహాస్ కుమార్ రూ.5 వేలు, ద్వితీయ బహుమతి శ్రీ చైతన్య విద్యార్థి ధారా మాధురి రూ.3 వేలు విజేతలుగా నిలిచారని నాగబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట టీడీపీ మండల అధ్యక్షులు జీను మణిబాబు, డైరెక్టర్ తుమ్మల శ్వేత, నాయకులు లలితబాబు, జగన్, వాసు, సత్యనారాయణ, కాలేజ్ ప్రిన్సిపాల్ కె.అభి, స్కూల్ ప్రిన్సిపాల్ అడపా సాయి దీప్తి, అరుణ దేవి, ఇంచార్జి కొల్లా శ్రీనివాస్, పులిగ పవన్, మహేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బావరంలో హిందూ సమ్మేళనం



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 22:** జగ్గంపేట మండలం బావారం గ్రామంలో దుర్గమ్మ గుడి వద్ద నరేంద్రపట్నం ఉపమండలం హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యోగి సిద్ధరామయ్య, విశిష్ట అతిథిగా భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, ముఖ్య వక్తగా డాక్టర్ తిరుపతిరావు హాజరయ్యారు. గడప లోపల కులం, గడప దాటితే హిందువులం అనే నినాదంతో ఈ హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు. సనాతన ధర్మం, గోసంరక్షణ, హిందూ సంస్క ృతి సంప్రదాయం కాపాడటమే లక్ష్యంగా హిందువులందరూ పనిచేయాలన్నారు. ప్రతి ఒక్కరూ భగవద్గీత, ఇతిహాసాలను చదవాలని పాలచర్ల నాగేంద్ర చౌదరి పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందువులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com